కర్నూలు । నంద్యాల
వార్త
23 నవంబరు , 2023 గురువారం పేజీలు 4

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్22,ప్రభాతవార్త :** లోకకలా ్యణం కోసం దేవస్థానం బుదువారం సాయంత్రం ఆలయ ప్రాంగణంలోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారిక ి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది .ఆలయప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామ కుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి అఘోరవీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహాగణపతిపూజను నిర్వహించ బడింది. తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదా కాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్ధజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## ఓటర్ల జాబితాలో పొరపాట్లు చెప్పండి

**- డీఆర్ఓ మధుసూదన్ రావు**



**కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త :** ముసాయిదా ఓటర్ల జాబితాలో ఉన్న పొరపాట్లు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం ఉదయం తన చాంబర్లో రాజకీయ ప్రతినిధులతో జిల్లా రెవెన్యూ అధికారి సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇదివరకు ప్రకటించిన ఓటర్ల జాబితా ప్రకారం రాజకీయ పార్టీ ప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల పరిశీలన చేయవలసిందిగా కోరారు. అందులో ఏమైనా తప్పులు , పొరపాట్లు జరిగి ఉన్న సంబంధిత బిఎల్ఓ, ఏఈఆర్ఓ, ఈఆర్వోలకు సంబంధిత ఫారంలో డిశెంబరు 9 లోగా విడి విడిగా అందజేయాలని సూచించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని , చనిపోయిన లేదా శాశ్వతంగా వేరే ప్రదేశానికి మారిన వారి ఓట్లు తొలగించడానికి ప్రత్యేక ఫారాలను విడి విడిగా ఇవ్వాలని కోరారు. పై సవరణలన్నీ పూర్తి అయిన తర్వాత ఎలాంటి తప్పులకు ఆస్కారం లేకుండా ఓటర్ల జాబితా జారీ చేయబడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజకీయ పార్టీలను ఉద్దేశించి పలు సూచనలు చేశారు... పార్టీల తరఫున బూత్ లెవెల్ ఏజెంట్ లను నియమించుకుని ఆ సమాచారాన్ని జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని , ప్రత్యేక ఓటర్ నమోదు డిసెంబర్ నెలలో 2వ తారీకు మరియు 3వ తారీకు ఉంటుందని కావున వారు ఓటరు నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈనెల 27- 11- 23 తారీకున సాయంకాలం 4 గంటలకు ఓటర్ల జాబితా పర్యవేక్షకులు మురళీధర్ రెడ్డితో ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించి సమావేశం రాజకీయ పార్టీలతో మరియు జిల్లా ఎన్నికల అధికారులతో ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశానికి రాజకీయ పార్టీ ప్రతినిధులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున స్టేట్ లీగల్ జనరల్ సెక్రెటరీ పుల్లారెడ్డి , తెలుగుదేశం పార్టీ తరఫున ఎల్.వి. ప్రసాద్ పాల్గొన్నారు , ఆమ్ ఆద్మీ పార్టీ ప్రసిడెంట్ మహమ్మద్ అక్బర్ , భారతీయ జనతా పార్టీ తరఫున జిల్లా జనరల్ సెక్రటరీ కోటీశ్వరుడు,పి.టి.సాయి ప్రసాద్, ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ మురళి పాల్గొన్నారు.

# రైతుల పాలిట శాపంగా మారనున్న.. వాయిగుండం..!

- కర్షకుడి గుండెల్లో వాయు'గండం'..
- వాతావరణం మారడంతో వరి రైతుల్లో ఆందోళన..
- తుఫాన్ కారణంగా నేడు, రేపు వర్షాలు కురిసే అవకాశం..
- వాతావరణంలో చోటు చేసుకున్న విభిన్న పరిస్థితులు..
- నూర్పిళ్లల్లో వరి పంట..
- రోజురోజుకు పడిపోతున్న ఉష్ణోగ్రతలు..

**కోసిగి, ప్రభాతవార్త :**



బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావం రైతుల గుండెల్లో ఆందోళనకు గురి చేస్తోంది..రైతులు వరికోతలకు సిద్ధమవుతున్న తరుణంలో వాయిగుండం ఏర్పడడంతో కొంప ముంచుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..తీరాల వైపు ఈ వాయుగుండం కదలే అవకాశం ఉండడంతో గురు, శుక్రవారాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు వాతావరణం శాఖ వెల్లడిస్తోంది..దీంతో బుధవారం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది.. చలిగాలుల తీవ్రత పెరిగింది..వ్యవసాయ సాగులో అనేక ఒడుదుడుకులు ఎదుర్కొంటున్న రైతన్నలు ఈసారి వరి సాగు సవ్యంగా సాగిందనుకునే లోపే పంటకోత దశలో వరుణుడు వణికిస్తున్నాడు..ఆరుగాలం కష్టించి పండించిన పంటను రక్షించుకునేందుకు ఆగమేఘాల మీద రైతులుకోతలకు సన్నద్ధమయ్యారు.. కళ్లాల్లో ధాన్యం, మరోపక్క ముమ్మరంగా సాగుతున్న వరికోతలు.. చేసేది లేక రైతులకు యంత్రాలే దిక్కయ్యాయి..చేతికొచ్చిన పంటను కాపాడుకోవడానికి రైతులు నానా కష్టాలు పడుతున్నారు"

2లో

## నేటి నుండి గీతా మహాజ్ఞాన యజ్ఞ పూజలు ప్రారంభం



**బెలుం(కొలిమిగుండ్ల), నవంబరు 22, ప్రభాతవార్త** మండలంలోని బెలుం గ్రామంలో వెలసిన ప్రసిద్ధ శ్రీకృష్ణ మంది రంలో నేడు గురు వారం నుండి మూడు రోజులు పాటు సర్వ సౌభాగ్య దేవీత్రయా గీతా మహాజ్ఞాన యజ్ఞము పూజలు ప్రారంభం అవుతాయని అలయ నిర్వాహకులు వెంకట శివారెడ్డి బుధవారం వెల్లడించారు. ఇందులో బాగంగా 23న గణమతి పూజ, అఖండ దీపారాధన, కలవస్థాపన, తదితర ప్రత్యేక పూజలు వుంటాయని తెలిపారు. 24న నవగ్రహారాధన ధనలక్ష్మీ దేవి అభిశేఖం, మంత్రపుష్పము, సామూహిక కుంకు మార్చనలు, కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 25న చివరి రోజు ఏర్పేడు శ్రీ వ్యాసాశ్రమ పీఠాధిపతులు పూజ్యశ్రీ పరిపూర్ణానందగిరి స్వామిచే భగవద్గీత ఉపన్యాసం ఉంటుందని తెలిపారు. అనంతరం శ్రీ రాధా కృష్ణుల వారి కళ్యాణ మహోత్సవాన్ని వైబవంగా నిర్వ హించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని దేవదేవుడైన శ్రీకృష్ణ పరమాత్మ అనుగ్రహం పొందాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## మెడికల్ కాలేజ్ హాస్టల్లో విచారణ చేపట్టిన.. త్రిసభ్య కమిటీ..!

**కర్నూలు అర్బన్ నవంబర్ 22 ప్రభాతవార్త :**

మెన్స్ హాస్టల్ నుండి ఐదుగురు స్టూడెంట్స్ సస్పెండ్

బయటి వ్యక్తుల పేర్లు ఆధారాలు లభించినట్లు

కర్నూలు మెడికల్ కాలేజ్ హాస్టల్లో విచారణ చేపట్టిన త్రిసభ్య కమిటీలో భాగంగా ఈరోజు విచారణ అనంతరం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ సోమవారం అర్ధరాత్రి హాస్టల్ గదిలోని ఆకస్మిక తనిఖీలకు వెళ్లిన యు జి హాస్టల్ డిప్యూటీ వార్డెన్ అసిస్టెంట్ వార్డెన్లు జయరాం, సోమశేఖర్ స్టూడెంట్స్ సిగరెట్టు మందు గంజాయి మత్తు పదార్థాలు సేవిస్తున్నట్లు పట్టు బడ్డారని తెలిపారు.

అయితే గత కొంతకాలంగా గంజాయి కి అడక్టయినా ఒక మెడికో స్టూడెంట్ మరియు లోకల్ గా ఉన్న ఇంకొక స్టూడెంట్స్ ఇద్దరు కలిసి మత్తు పదార్థాలు సేవిస్తుండగా పట్టుకున్నామని డిప్యూటీ వార్డెన్ అసిస్టెంట్ వార్డెన్ జయరాం, సోమశేఖర్ అన్నారు. వీరిని విచారించే క్రమంలో గతంలో కూడా ఇంకా ముగ్గురు స్టూడెంట్ వీళ్ళతో సిగరెట్టు మందు గంజాయి మత్తు పదార్థాలు సేవించినట్లు వీరు చెప్పడం జరిగింది. లోతుగా విచారించిన త్రిసభ్య కమిటీ వీరితోపాటు గతంలో ఇంకా




ఐదు మంది మెడికో స్టూడెంట్స్ కూడా మత్తు పదార్థాలు సేవించి ఉన్నారని తెలిపారు. ఈ విచారణ క్రమశిక్షణలో భాగంగా ఐదు మంది మెడికల్ స్టూడెంట్స్ ని హాస్టల్ నుండి పూర్తిగా సస్పెండ్ చేసినట్లు అలాగే గతంలో వీరితోపాటు మత్తు పదార్థాలు సేవించిన ఐదు మందిని ఆరు నెలల పాటు మెడికల్ హాస్టల్ నుండి బహిష్కరించడం జరిగింది. ఇందులో భాగంగా మత్తు పదార్థాలు సేవించిన వారినీ సమగ్ర విచారణ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పోలీస్ వారిని కోరినట్లు మత్తు పదార్థాలు తీసుకున్న వారు దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

ఇదిలా ఉండగా హాస్టల్‌కు వార్డెన్‌ను పర్మినెంట్ గా పోస్టింగ్ వేయకపోవడంతో ఇక్కడ జరుగుతున్న....




## సామాజిక సాధికారిక.. వైసీపీతోనే సాధ్యం..!

- వెనుకబడిన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపిన నేత సీఎం జగన్
- డిప్యూటీ సీఎం అంజాద్ బాషా
- సామాజిక న్యాయం,అణగారిన వర్గాల అభ్యున్నతి జగనన్న పాలనలోనే చూస్తున్నాం
- డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- సంక్షేమ పథకాలు ఇంటి చెంతకే చేరుతున్నాయి - ఎమ్మెల్యే కాటసాని
- పేదల పెన్నిధి దార్శనికుడు మన ముఖ్యమంత్రి - ఎంపి గురుమూర్తి

**బనగానపల్లె, నవంబర్22,ప్రభాతవార్త:** సామాజిక సాధికారిక సాధించడం వైసీపీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు పేర్కొన్నారు.బుధవారం బనగానపల్లె పట్టణంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో సామాజిక సాధికారిక బస్సుయాత్రను నిర్వహించారు. బనగానపల్లె పట్టణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రులు అంజాద్ బాషా, నారాయణస్వామి, ఎంపిలు గురుమూర్తి ,పోచా బ్రహ్మానందరెడ్డి,పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి,ఎమ్మెల్సీ మధుసూదన్,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిలు పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా పెట్రోల్‌బంకు కూడలిలో నిర్వహించిన సభలో ఉపముఖ్యమంత్రి నారాయణస్వామి మాట్లాడుతూ ఈ సమావేశానికి తరలివచ్చిన ప్రజలను బట్టి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పై ఎంత అభిమానం ఉందో తెలుస్తుంద న్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ గెలిపించుకోవాలని అలాగే కాటసాని రామిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకో వాలని కోరారు.అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేస్తూ అందరిని కలుపుకుపోయే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు,ప్రజల ఆకాంక్షల మేరకు ఇతర అనేక అమలు చేస్తున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కులసామాజిక యాత్ర చేస్తుంటే జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారయాత్రతో అన్ని వర్గాలను కలుపుకుపోతున్నారని తెలిపారు.చంద్రబాబు నాయుడు 45 సంవత్సరాల రాజకీయ అనుభవం, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవి అనుభవించి స్వలాభం కోసమే కృషి చేశారని, బడుగు, బలహీన వర్గాలను ఆదుకోలేదని విమర్శించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి 52నెలల కాలంలో అన్ని వర్గాలను ఆదుకున్నారని తెలిపారు.మనమంతా జగనన్న కుటుంబానికి చెందినవారమని చెప్పుకుంటుంటే ఎంతో గర్వంగా ఉంటుందని చెప్పారు.జగనన్న సామాజిక సాధికారిత అంటే చంద్రబాబు నాయుడు నా కుల సామాజిక సాధికారత అని ఆలోచించే వ్యక్తి అని చెప్పారు.

• వివరాలు 2లో




## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే.. మారోమారు చంద్రబాబు సీఎం కావాలి

- సర్పంచ్‌ల నిధులు కాజేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానిదే
- ప్రజలను నట్టేట ముంచిన సీఎం - మాజీ మంత్రి అఖిలప్రియ




**చాగలమర్రి, నవంబర్22,ప్రభాతవార్త:** రా ష్ట్రం అభివృద్ధి జరిగి గ్రామాల అభివృద్ధి జరగాలంటే మరోమారు ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎంతో అవసరమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మల్లివేముల గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఆమెకు గ్రామ నాయకుడు ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శాస్త్రి,రాష్ట్ర ముస్లిం మైనార్టీ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్ బాషా,మండల కన్వీనర్ నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని కోరారు.అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో సర్పంచ్‌ల నిధులు కాజేసి గ్రామాలు అభివృద్ధి జరగకుండా చేసిన ఘనత మొట్టమొదటిసారిగా రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వానిదేనన్నారు.ఎక్కడా కూడా సాగు నీరుకాని, తాగునీరు కాని,గ్రామాలో ్ల రోడ్లను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక వాగ్దానాలు ఇచ్చిన ముఖ్యమంత్రి వాగ్దానాలన్ని మరిచి ప్రజలను నట్టేట ముంచారన్నారు.ఎమ్మెల్యేలను,వైసీపీ నాయకులను ప్రశ్నిస్తే వారి పై అక్రమ కేసుల బనాయించడం,టీడీపీ నాయకులే టార్గెట్‌గా వ్యవహరించడం ఒక పనిగా పెట్టుకున్నారని విమర్శించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయిన రాష్ట్రంలో పద్నాలుగు సంవత్సరాలు ముఖ్య మంత్రిగా చేసి 40ఏళ్ల రాజకీయ అనుభవం కగిలిన 73 చంద్రబాబు నాయుడు ఎక్కడ కూడా ఏ తప్పు చేయలేదని గతంలో ఎన్నోమార్లు చంద్రబాబు మీద కోర్టులో కేసులు వేసి నవ్వులపాలయ్యారని కేవలం ఇప్పుడు....

## వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర..

**యాత్ర విజయవంతంగా నిర్వహించేలా ఏర్పాట్లు - జిల్లా కలెక్టర్**



**కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త :** జిల్లాలో ఈనెల 25 వతేదీ నుండి జన వరి 26 వరకు వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించనున్న నేపథ్యంలో యాత్ర విజయవంతానికి తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని మిని కాన్ఫరెన్స్ హాల్ లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణ పై జిల్లాకు ప్రత్యేక పర్యవేక్షకులుగా నియమితులైన ఐఆర్ఎస్ అధికారి,కేంద్ర ప్రభుత్వ కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ డిప్యూటీ సెక్రెటరీ కిరణ్ కుమార్ తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర 484 గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్నామన్నారు..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందచేస్తున్న సహాయం, సంక్షేమ పథకాల గురించి ప్రజలలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని కలెక్టర్ పేర్కొన్నారు..ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా స్థాయిలో కలెక్టర్ చైర్మన్ గా, 36 శాఖల జిల్లా అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు. గ్రామ స్థాయిలో సర్పంచ్ అధ్యక్షుడుగా 10,12 మంది అధికారు లతో కమిటీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.. ప్రచార నిమిత్తం జిల్లాకు 4 వ్యాన్లు రానున్నాయన్నారు... కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అందిస్తున్న వివిధ పథకాల గురించి ప్రజలకు తెలియజేసే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించా లని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత షెడ్యూల్ ప్రకారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాలు జరగాలన్నారు.. విజయ వంతంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలె క్టర్ అదేశించారు.వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రత్యేక పర్యవేక్షణ అధికారి మాట్లాడుతూ ఈకార్యక్రమాన్ని దేశమం తటా నిర్వహించడం జరుగుతుంద న్నారు. ముఖ్యంగా కేంద్ర,ప్రభుత్వ పథ కాలలో అర్హులై లబ్ధి పొందని వారిని గుర్తించి వారికి అందేలా చేయడం ఈ యాత్ర ఉద్దేశ్యం అని తెలిపారు..ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలను కూడా అర్హులకు అందచేసే అవకాశం ఉంటుందని ఆయన వివరిం చారు. సమావేశం లో జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## శ్రీశైలం ఓ విభాగం ఉన్నతాదికారిపై.. హైకోర్టులో పిటిషన్ దాఖలు

**: ఉద్యోగుల్లో చర్చానీయాంశంగా మారిన వైనం**



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్22, ప్రభాతవార్త** అష్టధశ జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైల మహపుణ్యక్షేత్రంలో విధులను నిర్వర్తింస్తున్న ఓ విబాగంకు చెందిన ఉన్నతాది కారిపై ఏపి హైకోర్టులో పిటిషన్ ధాఖలు అయ్యాయి.పిటిషన్ ధాఖలు చేసిన నేపధ్యాంలో గతంలో శ్రీశైల దేవస్థానంలో ఓ విబాగంకు ఉన్నతాదికారిగా ఉండి గంగ సదనం వసతి సముదా యంలో క్రిస్మస్ సంబరాలు నిర్వహించారన్న క్రమంలో అందుకు సంబందించిన వివరాలని ్నంటిని పిటిషనర్ కోర్టుకు అందజేయండం జరిగింది.అప్పట్లో అ అదికారిపై దేవదాయ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ చేసేందుకు డ్యాప్యూటి కమీషనర్ స్థాయి అదికారినికి కూడా నియమించడం జరిగింది.విచారణ అనేది జాప్యం అవుతుండడంతో వాస్తవాలు వెలుగుచూడలన్న క్రమంలో పిటిషనర్ న్యాయస్థానంను అశ్రయించడం జరిగింది. కోర్టు వివరాలను స్వీకరించిన తదుపరి డబ్ల్యూపి 30113/2023గా నెంబరింగ్ ఇవ్వడం జరిగింది.ఈ విషయంపై దేవస్థాన ఉధ్యోగుల్లో చర్చానీయాంశంగా మారింది. గతంలో శ్రీశైలదేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేసే పి.సుదర్శన్‌బాబు క్రైస్తవ మతం అచారం ప్రకారం పెళ్లి చేసుకున్నాడని రుజువు కావడంతో ఉధ్యోగం నుండి తోలగించడాన్ని హైకోర్టు సమర్ధిస్తు తీర్పును ఈ నెల 18న వెలువరించింది. రాజ్యాంగంలోని అధికరణ 16(5),రాష్ట్ర ధర్మాదాయ,హిందూ మత సంస్థలు, ఎండోమెంట్ ఆఫీస్ హోల్డర్, సర్వెంట్ సర్వీస్ రూల్-3 ప్రకారం హిందూ మతాన్ని అచరించని ఉద్యోగులను తోలగించే అధికారం ఉన్నతాదికారులకు ఉందని స్పష్టం చేసింది. హిందూ ధార్మిక సంస్థలు,ఆలయల్లో అన్యమతస్తులు ఉద్యోగానికి ఎంతమాత్రం అర్హులు కాదని ఏపి హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది.ఈ నేపధ్యాంలోనే శ్రీశైలక్షేత్రంలో క్రిస ్మస్ సంబరాలు జరిపిన అ ఉన్నతాదికారిపై న్యాయ స్థానం పూర్తి విచారణ అనంతరం ఎటువంటి తీర్పు వెలువడుతుందో వెచిచూడాల్సి ంది.

## శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న పీఠాధిపతి

**- ఘనంగా స్వాగతం పలికిన టిటిడి అధికారులు**

**మంత్రాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త:** కలియుగ దైవం తిరుమలలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామిని మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీ ఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు బుధవారం దర్శించుకున్నారు.తిరుమల వెళ్ళిన పీఠాధిపతికి టిటిడి ఈఓ ధర్మారెడ్డి,అధికారులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు.ఆలయ ప్రాకరంలో మొక్కులు తీర్చుకున్న పీఠాధిపతి అనంతరం శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొని ఆశీర్వాదం పొందారు.అనంతరం పీఠాధిపతి టిటిడి అధికారులను ఫల,పుష్ప,మంత్రాక్షితలతో ఆశీర్వదించారు.



# సామాజిక సాధికారిక వైసీపీతోనే సాధ్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :** ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలు అభివృద్ధిలోకి వచ్చేందుకు రాజకీయ, సామాజిక, ఆర్థిక, విద్య, వైద్యం వంటి రంగాల్లో హద్దులు లేకుండా అవకాశాలు కలి ్పంచారన్నారు.విద్యా రంగంలో ఆయన తెచ్చిన విప్లవాత్మక మార్పులు పేద పిల్లలకు,అణగారిన కుటుంబాల పిల్లలకు ఎంతగా ఉపయోగపడుతున్నాయో అందరికి తెలిసిన విషయమేనన్నారు.డబ్బున్న వారి పిల్లలకు తీసి పోని రీతిలో ఈనాడు మన పిల్లలు చదువుతు న్నారంటే ఎంతో గర్వించాల్సిన విషయమని పేర్కొన్నారు.అలాగే వైద్యంరంగంలోను పేదలకు గణనీయమైన వైద్యసేవలు అందున్నాయని తెలిపారు.కుట్రలు,కుతంత్రాలు,రాజకీయం చేసే చంద్రబాబు నక్క లాంటివారని తెలిపారు.అయితే పేదల సంక్షేమం కోసం ఎందాకైనా వెళ్లే సింహం లాంటి వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలోనే టీబీటీ ద్వారా నేరుగా 1,83,197 మంది బీసీ లబ్దిదారులకు రూ.409.30కోట్లు అందాయ న్నారు. 95,737 మంది ఎస్సీ లబ్దిదారులకు రూ.306.44కోట్లు,14,956మంది ఎస్టీ లబ్దిదారులకు రూ.24.85కోట్లు అందాయన్నారు. ఏ ఒక్కరు పేదలుగా మిలిగిపోకూడదన్న లక్ష్యంతోనే సంక్షేమ ఫలాలు నేరుగా పారదర్శకంగా ఇంటింటికి చేర్చిన ది గ్రేట్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు.అనంతరం ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా మాట్లాడుతూ బనగానపల్లె జనసంద్రమైందని నియోజకవర్గ ప్రజలందరు ఇక్కడే ఉన్నట్లుందని తెలిపారు. జగనన్న సైనికులమైన బీసీ,ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలమైన మేం జగనన్న కటౌట్ పెట్టుకుని వచ్చాం ఆమాత్రానికే ఇంత మంది వచ్చారంటే ఇక జగనన్న వస్తే ఎలాంటి ఉంటుందో ఊహించలేమన్నారు.దేశానికి స్వాతంత్ర్యం 76ఏళ్ల అవుతుందని సామాజిక సాధికారిత నినాదంగానే ఉండిపోయిందన్నారు.అన్ని రాష్ట్రాల్లో ఎందరో ముఖ్యమంత్రులు వచ్చారు పోయారు కాని ఎవరు అణగారిన వర్గాల గురించి ఆలోచించలేదన్నారు.ఈ రోజు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక సాధికారతను ఒక విధానంగా మార్చేశారని తెలిపారు.వెనుకబడిన వర్గాలను వెన్నుదట్టి,చేయిపట్టి నడిపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.ఐదుగురు ఉపముఖ్యమంత్రుల్లో నలుగురు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలు ఉన్నారంటే అది జగనన్న చలువేనన్నారు.వెనుకబడిన కులాలను ఏ ప్రభుత్వాలు ఆదుకున్న సందర్భంలేదన్నారు.ఇక బాబుగారి గురించి చెప్పాల్సిన పనిలేదన్నారు.14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీల గురించి ఆలోచించలేదని పైగా వారిని అవమానించి చులకనగా చూసి హేళనా మాట్లాడరన్నారు. చంద్రబాబు అంత నీచంగా ప్రవర్తిస్తే జగనన్న ఒక ఎస్సీ మహిళను హోంమంత్రిని చేశారని,ఒక మైనార్టీని డిప్యూటీ సీఎం చేశారన్నారు.ఒక్కరంటే ఒక మైనార్టీ కూడా చంద్రబాబు నాయుడు కేబినెట్‌లో మంత్రిగా లేరంటే ఎంత సిగ్గుచేటోనన్నారు.తన మంత్రి వర్గంలో డిప్యూటీ సీఎంగా మైనార్టీలను తీసుకున్న ఘనత జగనన్నదేనన్నారు.ఇదే బనగానపల్లె నియోజవకర్గంలో 78,431 మంది మైనార్టీ లబ్దిదారులకు నేరుగా రూ.201.43కోట్లు సంక్షేమ పథకాల ద్వారా అందించిన ఘనత జగనన్నదేనన్నారు.నాన్ డీబీటీ ద్వారా 7598 మంది మైనార్టీలకు రూ.11.22కోట్లు అందించారని తెలిపారు.జగనన్న వల్లనే ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాయన్నారు.జగనన్న మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన ధర్మం మనదన్నారు.పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు ఎంత గొప్పగా జరుగుతున్నాయో మనమందరం చూస్తున్న మన్నారు. దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పథకాల ఒరవడిని మరింత పెంచిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని తెలిపారు.చంద్రబాబు ప్రభుత్వ పనితీరును ఈ ప్రభుత్వం పనితీరును ఒక్కసారి బేరిజు వేసుకోండి సంక్షేమ పథకాలు అందాలంటే నాడు ఎంతో కష్టపడాల్సి వచ్చేదని ఇప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో సంక్షేమ పథకాలు ఇంటిచెంతకే చేరుతు న్నాయన్నారు.మనందరికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసిన మేలును మరిచిపోవద్దన్నారు.మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుని కృతజ్ఞతలు తెలుపుతామన్నారు.బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన తనయుడు కాటసాని ఓబుళరెడ్డిలు మాట్లాడుతూ జగనన్న నాయకుడంటే సేవకుడు అనే పంథాలో పాలన సాగిస్తున్నారన్నారు.బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు బ్యాక్‌బోన్ క్లాస్ అన్నారు.ఎస్టీ,ఎస్సీ,బీసీ,మైనార్టీ వర్గాల అంత నా మనుషులంటూ ఆయా వర్గాలను సొంతం చేసుకున్నరన్నారు.నిన్నటి వరకు వివిధ రాజకీయ పార్టీలు ఎస్సీ,ఎసీ ్ట,బీసీ,మైనార్టీ వర్గాలను ఓటుబ్యాంకుగా ఉపయోగించుకుని వదిలేయగా వైసీపీ మాత్రం ప్రభుత్వ పథకాలతో పాటు రాజకీయ పదువులు,నామినేటెడ్ పదవులు సింహభాగం కేటాయించిందన్నారు.సామాజిక న్యాయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దార్శనికత ప్రశంసనీయమన్నారు.ఒక వైపు సామాజిక న్యాయం పాటిస్తూనే మరోవైపు నేరుగా అణగారిన కుటుంబాల్లో ఆర్థిక వెలుగులు నిండేలా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నరన్నారు. అధికారంలోకి వచ్చిన నాటి నుండి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నరన్నారు.బనగానపల్లె నియోజకవర్గంలో పది వేల మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు.ఇదే బనగానపల్లె పట్టణంలో మూడు వేల మంది ఇళ్ల పట్టాలు ఇచ్చామన్నారు.ఇక్కడ ఇచ్చిన పట్టాల పై బీసీ జనార్ధన్‌రెడ్డి కోర్టుకు వెళ్లి స్టే తీసుకువచ్చి ఇళ్లులేని పేదలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు.ప్రజల మంచి నిరంతరం పనిచేసే పార్టీ వైఎస్సార్‌సీపీ అని వారన్నారు.ఈ కార్యక్రమంలో అవుకు మండల వైసీపీ మండల కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి,యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి,ఎంపిపి మానసవీణ,సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ,జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ, అవుకు మండల జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి,ఎ ర్రబోతుల ఉదయ్ భాస్కర్‌రెడ్డి,అంబటి గురివిరెడ్డి,గుండం సూర్యప్రకాష్‌రెడ్డి,మల్కిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, పేరుసోముల బాబు,అబ్దుల్ ఫైజ్,అబ్దుల్ ఖైర్, సన్నల జనార్ధన్‌రెడ్డి, చిన్నపుల్లయ్య,బండి బ్రహ్మ నందరెడ్డి, కిషోర్,మహేష్,నీలి శ్రీనివాసులు, కె.సురేష్,మొదుళ్ల ప్రతాప్‌రెడ్డి,లింగాల పెద్దశివా రెడ్డి, గాలి హనుమంతరెడ్డి,తూర్పింటి శ్రీనివాసరెడ్డి,అల్లెశ్రీనివాసరెడ్డి,కొట్టె రవి,బండికారి వెంకటయ్య,డాక్టర్ మహమ్మద్ ఉసేన్,సైకిల్ షాప్ మహబూబ్ వలి,ఈసారి ఎల్లయ్య,అత్తార్ జాహీద్ ఉసేన్,కోడూరు రామచంద్రారెడ్డి,ఈశ్వర్ నాయక్, బెడదల శివశంకర్‌రెడ్డి,సాధనగిరి నాగార్జునరెడ్డి, వై.మనోహర్‌రెడ్డి,చిన్నస్వామి,ఎర్రగుడి రామసుబ్బా రెడ్డి, నందివర్గం చంద్రశేఖర్‌రెడ్డి,మెటికెల నారాయణ, కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకట రమణ, తమ్మడపల్లె వెంకట్రామిరెడ్డి,మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి,విఠలాపురం వీరారెడ్డి, రామతీర్థం సర్పంచ్ సురేష్‌నాయుడు, నియోజక వర్గంలోని వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అధికారం కోసం అమలుకాని హామీలు ఇస్తున్న చంద్రబాబు



**నందికొట్కూరు,నవంబర్ 22,ప్రభాతవార్త:** అధికారం కోసం చంద్రబాబునాయుడు అమలుకాని హామీలు ఇస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు వస్తున్నాడని వైకాపా మండల అధ్యక్షుడు జి,రవియాదవ్ తెలిపారు. బుధవారం మండల పరిధిలోని కొణిదేలలో రెండవ విడత పల్లెకు పోదాం కార్యక్రమం రవియాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు గత ప్రభుత్వ హాయాంలో పచ్చ చొక్కాల నాయకులు చెప్పిన వారికే పథకాలు అందేవని, కాని నేడు జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నేరుగా అర్హులైన వారి ఇళ్ళకు చేరుతున్నాయని, నిరంతరం బీసి, ఎస్సీ, మైనార్టీల సంక్షేమాన్ని కోరే ముఖ్యమంత్రి మనకు దొరకడం అదృష్టమన్నారు, ఒక్క కొణిదేల గ్రామంలోనే కోట్లాది రూపాయలు ఖర్చుతో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, జగనన్న చేసింది చెప్పేందుకే ధైర్యంగా ప్రజల వద్దకు వచ్చామని, 2024 ఎన్నికల్లో బైరెడ్డి సిద్దార్థరెడ్డితో కలిసి మరోసారి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు దీవించేలా కృషి చేద్దామని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించి అభివృద్ధి బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, మండల జేసిఎస్ కన్వీనర్ ఓంకార్‌రెడ్డి, యం.పి.టి.సి.లు, సర్పంచులు, వైకాపా నాయకులు బాలస్వామి, వాలెంటీర్లు, గృహాసారధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై అఖిలపక్ష పార్టీ నాయకుల ధర్నా



**పెద్దకడబూరు,నవంబర్ 22,ప్రభాతవార్త:** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక తహశిల్దార్ కార్యాలయం ముందు బుధ వారం రైతుసంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష పార్టీలైన టిడిపి,సిపిఎం,కాంగ్రెస్ పార్టీల నాయకులు ధర్నా చేపట్టారు.టిడిపి నుండి రైతు అధికార ప్రతినిధి రమాకాంత్‌రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి తిక్కన్న ,రైతుసంఘం నాయకులు వెంకటేశ్వర్లు, పరమేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్‌రాజు,కురువ నరసింహులు, మల్లేష్,పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల నష్టపోయిన రైతులకు తక్షణమే పరిహారం అందించాలని అలాగే ఎల్ఎల్‌సి ద్వారా డిసెంబర్ ఆఖరు వరకు సాగునీరు అందించాలని లేనిపక్షంలో రైతులకు ఎకరాకు రూ.లక్ష పరిహారం అందించాలన్నారు, ముఖ్య ంగా మిరప రైతులకు పంట కాపు దశలో ఉన్నందున పంట చివరి వరకు పులికనుమ ప్రాజెక్ట్ ద్వారా నీరు అందించాలని కోరారు.మిగిలిన పంటలకు సైతం రైతుకు చేతికి వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.రైతు సమస్యలపై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వం భారీమూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అనంతరం తహశిల్దార్ వీరేంద్రగౌడ్,ఏఓ వరప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు.

## రైతుల పాలిట శాపంగా మారనున్న వాయిగుండం..

**(మొదటి పేజీ తరువాయి ) :** తాజాగా నైరుతి బంగాళఖాతంలో కొనసాగుతోన్న తీవ్ర అల్పపీడనం వాయిగుండంగా మారింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది.. రానున్న రెండు రోజుల్లో మోస్తారు వర్షంతో పాటు, భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో పాటు, బలమైన గాలులు వీచే అవకాశం కూడా ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరిస్తోంది..

**ఆందోళన చెందుతున్న రైతులు:** వాయుగుండం ప్రభావంతో ఆకాశం మేఘావృత్తమై ఉండటం, అక్కడక్కడా చినుకులు పడుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు..జిల్లాలో కొన్నిచోట్ల వరికోతలు మొదలు కాగా, మరి కొన్ని ప్రాంతాల్లో కోతలకు సిద్ధమవుతున్నారు.. దీంతో వరిపంటను సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు.. ప్రభుత్వం జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు సిద్ధమయ్యింది.. ఈ లోపల వరి కోతలు ముమ్మరంగా జరగనున్నాయి.. రైతులు హడావుడిగా యంత్రాలతో వరి కోతలకు స్దిమవుతున్నారు.. ఇంతలో బంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రైతుల పాలిట శాపంగా పరిణమించింది.. చేతికి వచ్చిన పంట దక్కకుండా పోతుందేమోనన్న భయం రైతుల్లో కనిపిస్తుంది..తేమ శాతం నిబంధనతో ఆర్బీకేలల్లో కొనుగోలు చేయడం లేదని చెబుతున్నారు..

**వణికిస్తున్న చలిగాలులు:** జిల్లాలో చలిగాలుల తీవ్రత పెరిగింది.. గత నాలుగు రోజుల నుంచి వాతావరణంలో పెరుమార్పులు సంభవించాయి.. ఈ కారణంగా చలి తీవ్రత విపరీతంగా పెరిగింది.. సోమవారం నుంచే మబ్బులతో కూడిన వాతావరణం కనిపించింది.. సాధారణంగా నవంబరు నెలలో చలి తీవ్రత పెరుగుతుంది.. అయితే అల్పపీడనం ద్రోణి కారణంగా చలిగాలులు పెరగడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు.. రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో వాకింగ్‌కు వెళ్లేవారు తెల్లవారుజామున స్నానమాచరించే అయ్యప్ప స్వాములు కూడా చలి తీవ్రతను తట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నారు..

**వరి ధాన్య కొనుగోలు కేంద్రాలు కరువు:** కోతలు ప్రారంభమైనా ఎక్కడ కూడా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు కనిపించడం లేదని తెలుస్తోంది...కాగా రైతు భరోసా కేంద్రాల ద్వారానే కొనుగోలు చేయాలనే నిబంధనలతో బియ్యం మిల్లర్లు నేరుగా ధాన్యం కొనేందుకు ముందుకు రావడం లేదు..ధాన్యం కొనుగోలుకు మార్గదర్శకాలతో జీవో నెం. 10 విడుదల చేసారు.. అనేక ఆంక్షలతో రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు రైతులకు ఇబ్బందికరంగా మారిందని చెప్పవచ్చు..బయట మార్కెట్ కంటే దర తక్కువ రావడంతో పాటు సకాలంలో సొమ్మును చెల్లించకపోవడంతో అనేక చోట్ల రైతులు ఇప్పటికే ఆందోళన చేపట్టారు..

**అరకొరగా ఈకేవైసీ:** ఈ క్రాప్ నమోదై, ఈకేవైసీ పూర్తయిన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేసి వారి ఖాతాల్లో నేరుగా నగదు జమ చేస్తామని అధికారులు చెబుతున్నారు..ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లోని పరిధిల్లో కేవలం 77 శాతం మాత్రమే ఈకేవైసీ పూర్తయినట్లు అంచనా..

## మెడికల్ కాలేజ్ హాస్టల్లో విచారణ చేపట్టిన.. త్రిసభ్య కమిటీ..!

**(మొదటి పేజీ తరువాయి ) :** కార్యకలాపాలు ఆపేవారు లేక నిరంతరం ఏదో విధంగా ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి గతంలో కూడా జరిగినట్లు ఇంతకాలంగా పట్టించుకోవడం లేదంటూ పలువురు చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా బయట వ్యక్తులని హాస్టల్లోకి రానివ్వడం వలన ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగడానికి అవకాశం ఎంతైనా ఉంటుంది. ఈ క్రమంలో స్టూడెంట్ తల్లిదండ్రులకు ఈ సంఘటన గురించి తెలపడం జరిగిందన్నారు. చాలాకాలంగా బయట వ్యక్తులు హాస్టల్లోకి రావడంతోటి సిగరెట్ మందు మత్తు పదార్థాలు హాస్టల్లోకి తీసుకురావడం చాలా తేలిక అవుతున్నట్లు రాత్రి టైంలో ఇక్కడ వార్డెన్ బస చేయడం ఉంటే ఇటువంటి మత్తు పదార్థాలు నియంత్రించడం వీలవుతుందని పలువురు కోరుతున్నారు ఇకమీదటైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకుంటే పిల్లల భవిష్యత్తు బాగుపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## రాష్ట్రాభివృద్ధి జరగాలంటే.. మారోమారు చంద్రబాబు సీఎం కావాలి

**(మొదటి పేజీ తరువాయి ) :** రాజకీయ దురుద్దేశ్యంతో రా ష్ట్రంలో పర్యటిస్తున్న చంద్రబాబు నాయుడికి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తుందన్న కక్షతోనే ఆయన పై రకరకాల కేసులు వేసి జైలుకు పంపించడం జరిగిందన్నారు.న్యాయవ్యవస్థ చంద్రబాబు నాయుడి పై పెట్టిన కేసుల్లో ఎక్కడ కూడా తగిన ఆధారాలు లేవంటూ పేర్కొనడం హర్షించదగ్గ విషయమన్నారు.వైసీపీ నాయకులు ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రతిపక్షాల పై కుట్రపూరితమైన ఆరోపణలు మానుకోని వారి పార్టీ కోసం వారు కష్టపడాలన్నారు.లేదంటో రాబోయే రోజుల్లో ప్రజలే వారికి తగిన బుద్ది చెబుతారని హెచ్చరించారు.టీడీపీ అధికారంలోకి వస్తే 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు,జిల్లాల వారిగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రైతులకు వ్యవసాయానికి సంవత్సరానికి రూ.20వేలు,నిరుద్యోగులకు రూ.3వేలు,ఇంట్లో ఎంత మంది పిల్లలు చదువుతున్నా ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.15వేలు అందిస్తూ,ప్రైవేట్,ప్రభుత్వ రంగాల్లో ప్రత్యక్షంగా,పరోక్షంగా 25లక్షల ఉద్యోగాలు తెచ్చేందుకు యువనాయకుడు లోకేష్ ఒక ప్రణాళిక సిద్ధం చేశారని తెలిపారు.అమ్మఒడి ఇంట్లో అందరికి ఇస్తామని చెప్పిన జగన్‌మోహన్‌రెడ్డి తల్లులను మోసం చేశారని,విద్యదీవెన కింద అందిస్తున్న కాలేజి ఫీజులను కూడా ఎన్నో ఆంక్షలు విధిస్తూ కత్తెరిస్తున్నరన్నారు. రూ.200లు ఉన్న పింఛన్‌ను రూ.2వేలు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు.మరొకసారి టీడీపీని ఆదరిస్తే మీ ఇంట్లో మనిషిగా మీకు పనిచేస్తానని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. టీడీపీ నాయకులు కొలిమి ఉసేన్‌వలి, నరసింహ, దామోదర్, సురేష్, రాజా,శివరామిరెడ్డి, లక్ష్మిరెడ్డి, రజాక్, బషీర్, జెట్టి నాగరాజు,గఫార్,అజీమ్,ఇర్షాద్,రియాజ్,శేఖర్‌రెడ్డి,గోపాల్,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దస్తావేజు లేఖరులు పెన్ డౌన్

**నందికొట్కూరు,నవంబర్ 22,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్డు ప్రైమ్ 2.0 వలన ప్రజలకు మరియు దస్తావేజు లేఖరులకు, స్టాంప్ వెండర్స్ నష్టం వాటిల్లుతుందని నిరసనగా దస్తావేజ్ లేఖరులు పెన్ డౌన్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఆనాలోచిత నిర్ణయం వలన వేలాది మంది రోడ్డున పడుతారని కావున వెంటనే కార్డు ప్రైమ్2.0ను వెంటనే రద్దు చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దస్తావేజు లేఖర్లు భీంరావు, షకీల్ అహ్మద్, మన్సూర్, పి.సుధాకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సంక్షేమం జగనన్నతోనే సాధ్యం - ఎంపిపి బుగ్గన



**బేతంచెర్ల,నవంబర్22,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల సంక్షేమం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిధిలోని కొలుములపల్లెలో వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ చలంరెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామానికి ప్రత్యక్షంగా,పరోక్షంగా రూ.32,12,15,575లతో అభివృద్ధి,సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందన్నారు.రాబోవు కాలంలో మరింత అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేయడం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి సాధ్యమన్న విషయాన్ని ప్రతిఒక్కరు గుర్తించాలన్నారు.ప్రతి గ్రామంలో అన్ని వర్గాల అభివృద్ధితోపాటు మౌలిక వసతుల ఏర్పాటు,ప్రశాంతతో కూడిన జీవనం గడిపేందుకు శాంతిభద్రతలు నెలకొల్పడం జరిగిందన్నారు.వీటన్నింటిని దృష్టిలో పెట్టుకుని వై ఏపీ నీడ్స్ జగన్ అన్న విషయాన్ని గుర్తించాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,మండల నాయకులు,సచివాలయ ఉద్యోగులు,మండల పరిషత్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడిల సమ్మెకు సిద్దంకండి

**: సిఐటియు నాయకులు అంజిబాబు పిలుపు**



**మంత్రాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త:** డిసెంబర్ 8వ తారీఖు నుండి జరుగు అంగన్‌వాడీల సమ్మెకు అంగన్‌వాడిల కార్యకర్తలు అందరూ సిద్దం కావాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు పిలుపునిచ్చారు.బుధవారం స్థానిక మంత్రాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడన్నారు. తెలంగాణలో అంగన్ వాడీ ఉద్యోగులకు వేతనాలు పెరిగితే ఇక్కడమాత్రం వేతనాలు పెంచలేదన్నారు. అంగన్ వాడి ఉద్యోగులు రిటైర్‌మెంట్ అయితే వారికి రూ.ఐదు లక్షలు ఇవ్వాలని,జీతంలో సగం పెన ్షన్‌గా ఇవ్వాలని డిమాండ్ చేశారు.అనంతరం మంత్రాలయం ప్రాజెక్ట్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన అధ్యక్షురాలుగా హెచ్‌సి రాణి,కార్యదర్శిగా విశాలాక్షి,ఉపాధ్యాక్షులుగా విజయలక్ష్మి,జయమ్మ సహాయ కార్యదర్శులుగా గంగమ్మ,జయలక్ష్మి ట్రెజరర్‌గా లూసమ్మ కమిటీ సభ్యులుగా భీమేశ్వరి,లావణ్య,మీనాక్షి,రాధ,శోభ,మద్దమ్మ,సుజాత,ఉష,శారదమ్మ, సోమేశ్వరి,లక్ష్మిదేవి, వసంతను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈరన్న,మల్లయ్య,వీరేష్,మంత్రాలయం సిఐటియు కార్యదర్శి జయరాజు,ఎబిషారాణి,సుకన్య,చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బర్రెలక్కపై దాడి చేయడం దారుణం

**ఆదోని రూరల్,నవంబరు 22,ప్రభాతవార్త :** బర్రెలక్కపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేయడం దారుణమని డిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధణాపురం ఉదయ్ అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉదయ్ మాట్లాడుతూ బర్రెలక్క కొల్లాపూర్ పరిధిలోని పెద్ద కొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహించారని ఈ క్రమంలో గుర్తుతెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె సోదరుడిపై దాడి చేశారని దీంతో బర్రెలక్క కన్నీరు పెట్టుకుందని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఓట్లు చీలుతాయనే భయంతోనే తనపై దాడి చేశారన్నారు. నిరుద్యోగుల కోసం పోరాడటానికి వస్తే తనపై ఇలా దాడులు చేస్తున్నారని ఆమె బోరున విలపించారు. ప్రజాస్వామ్యంలో దాడులు చేయడం సరికాదని పోలీసులు తమకు రక్షణ కల్పించాలని ఆమె కోరినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఎఫ్ నాయకులు రఘు,విష్ణు,అరవింద్,వరుణ్,విక్రమ్, శేఖర్,వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

## నవరత్నాలతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు

**క్రిష్ణగిరి,నవంబర్22,ప్రభాతవార్త :** వైసీపీ పార్టి అధికారంలోకి వచ్చాక నవరత్నాలను అమలు చేసి అన్ని వర్గాల ప్రజలకు సం క్షేఫలాలు అందుచున్నాయని మండల యం.పి.పి కంగాటి వెంకటరామిరెడ్డి అన్నారు.బుధవారం మండల పరిదిలోని లక్కసాగరం పంచాయితిలో జగన్‌నే ముఖ్యమంత్రి ఎందుకు కా వాలన్న కార్యక్రమంను మండల కన్వీనర్ ఆర్.బి వెంకటరాముడుతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామసచివాలయంలో పంచాయితిలో చేపట్టిన అభివృద్ది క్యాలెండర్‌ను ఓ పన్ చేశారు.అనంతరం మజరా గ్రామమైన లాలుమానుపల్లె గ్రామంలో ఇంటింటికి వెళ్లి వైసీపీ అధికారంలోకి వచ్చాక చేసిన అభివృద్దిని వారికి వివరించారు.రైతులకు రైతుభరోసా విద్యార్థులకు ఉచితంగా చదువు,ఆరోగ్యశ్రీ ప్రతి జబ్బుకు ఉచితంగా వైద్యం,బడుగు బలహీ న వర్గాల ప్రజలకు ఆర్థికంగా నిలదొక్కు కునేందుకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారికి ఎదిగేలా చేశామన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు లాలుమానుపల్లె మహేశ్వరరెడ్డి,కటారుకొండ మాధవరావు గ్రామనాయకులు మైదానం,గోవిందు,దస్తగిరి,వడ్డెరాజు,క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాభివృద్ధి జగనన్నకే సాధ్యం



**చాగలమర్రి,నవంబర్22,ప్రభాతవార్త:** రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమని మండల అధ్యక్షులు వీరభద్రుడు,మండల కనీ ్వనర్ కుమార్‌రెడ్డి, ఎంపిటిసి పత్తి నారాయణ, సర్పంచ్ సంజీవరాయుడులు తెలిపారు. బుధవారం మండలంలోని గొడిగనూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కీ జగనే ఎందుకు ముఖ్యమంత్రి కావాలనే కార్యక్రమం నిర్వహించి వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు.సంక్షేమ పథకాల ద్వారా గ్రామ పంచాయతీలో ప్రజలకు అందించిన జాబితాను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వాగ్ధానాలు ఇచ్చినవి,ఇవ్వనివి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నరన్నారు.ఏ రాష్ట్రంలో అమలుచేయని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి అమలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు.నవరత్నాల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు గణేష్‌రెడ్డి, తులశయ్య, రమేష్,సం జీవరాయుడు,సూర్యనారాయణ,లక్ష్మయ్య, బాబు,సుదర్శన్‌రెడ్డి, తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంపిడివో మహ బూబ్ దౌలా,పంచాయతీ కార్యదర్శి దస్తగిరి,సచివాలయ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రందాలయ వారోత్సవాల విజేతలకు బహుమతులు



**కోవెలకుంట్ల,నవంబరు 22,ప్రభాతవార్త**

గ్రందాయల వారోత్సవాల సందరర్భముగా విద్యార్థులకు నిర్వహించిన వివిద రకాల అట పోటీల్లో విజేతలకు బుదవారము బహుమతులను అందించారు. ఈ నెల 14 నుండి 20వ తేది వరకు అన్ని శాఖా గ్రందాలయాల్లో వివిల రకాల పోటీలను ఏర్పాటు చేశారు అందులో బాగంగా కోవెలకుంట్ల గ్రందాలయ అదికారి రాఘవరెడ్డి అద ్వర్యంలో స్థానిక ప్రభుత్వం పాటశాల్లో పోటీలు నిర్వహించగా విజేతలపైన వారికి బుదవారము బహుమతులను అందించామని చెప్పారు.

## కన్నడ,ఉర్దూ మీడియంలను కొనసాగించాలి

**హొళగుంద,నవంబరు 22,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాళగుందలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కన్నడ, ఉర్దూ మీడియం కొనసాగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు జిల్లా విద్యాశాఖాధికారికి విన్నవించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ 2023-24విద్యాసంవత్సరం నుండి మా పాఠశాలలో సిబిఎస్ఈకి అనుసంధానం చేయబడిందని కేవలం ఇంగ్లీష్ మీడియంలో మాత్రమే భోదన ఉంటుందని ప్రధానోపాధ్యాయులు తెలిపారని పేర్కొన్నారు. గ్రామంలో 1961నుంచి కన్నడ మీడియం,2009నుంచి ఉర్దూ మీడియంలో విద్యార్థులు చదువుతున్నారన్నారు. మా గ్రామం కర్ణాటక రాష్ట్రానికి సరిహద్దున ఉండడం వలన ఇక్కడ ఎక్కువ మంది కన్నడ మీడియంలో చదవడానికి ఇష్టపడతారన్నారు. గతంలో ఈ పాఠశాలలో కన్నడ మీడియంలో చదివిన విద్యార్థులు పొరుగు రాష్ట్రంలో కర్ణాటకలో ఉద్యోగాలలో కొనసాగుతూ పాఠశాల అభివృద్ధికి ఎంతో సహాయ,సహకారాలు అందిస్తున్నారన్నారు. ఇక ఆలూరు నియోజకవర్గంలో అత్యధిక ముస్లిం మైనార్టీలు ఉండే గ్రామం హొళగుంద అని ముస్లిం మైనార్టీలు విద్యపరంగా,ఆర్థిక పరంగా చాలా వెనుకబడి ఉన్నారని ముస్లిం మైనార్టీ విద్యార్థులు ఉర్దూ మీడియం విద్యకొరకు దాదాపు 35కి.మీ దూరం ప్రయాణించాల్సి ఉందని ఇది వ్యయప్రయాసాలతో కూడుకున్నదన్నారు. మా పిల్లలు ప్రాథమిక దశ నుండి కన్నడ,ఉర్దూ మీడియంలో విద్యను అభ్యసించి ఉన్నత పాఠశాలకు వచ్చారని అకస్మాత్తుగా సిబిఎస్ఈ పేరిట ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం ఒకవిధంగా బలవంతంగా రుద్దడమేనన్నారు. మా పిల్లలు సిబిఎస్ఈ విద్యను స్వీకరించడానికి మానసికంగా సిద్దంగా లేరన్నారు. కావున మా పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కన్నడ,ఉర్దూ మీడియంలను కొనసాగిందని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న చిన్ననాటి స్నేహితులు

**మంత్రాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రామన్న చిన్ననాటి స్నేహితులు బుధవారం తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.రామన్న స్నేహితుడు హైదరాబాద్ ఆర్వి కన్‌స్ట్రక్షన్స్ ఎండి పి.రాజశేఖర్ రూ.12,000 విలువగల క్రీడా దుస్తులు,బెంగళూరులో ఉన్న ఐకాన్ ఇంజనీరింగ్ వర్క్స్ ఎండి ఎస్ నూరుల్లా రూ.3000 విలువచేసే క్రీడా సామాగ్రి,కర్నూలులో ఉన్న సహస్ర ఇండస్ట్రీస్ అధినేత యుకె శ్రీనివాసులు దేశానికి వివిధ రంగాల్లో సేవచేసిన జాతీయ నాయకుల ఫోటోలను విరాళంగా అందజేశారు.రాబోయే కాలంలో పాఠశాలకు మరిన్ని వివరాలు అందించేందుకు తమ స్నేహితులు సిద్దంగా ఉన ్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం హంపయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నేటి నుంచి జర్నలిస్ట్ ఇంటి స్థలాలకై రిజిస్ట్రేషన్

**కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త :** జర్నలిస్టులకు హౌస్ సైట్‌ల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ కోసం వెబ్‌సైట్ బుధవారం నుంచి తెరవబడుతుందని ఐఅండ్‌పీఆర్ కమీషనర్ మరియు ఎక్స్-అఫీషియో సెక్రటరీ తుమ్మా విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇంటి స్థలాలను కోరుకునే జర్నలిస్టులు తమ ఆన్‌లైన్ దరఖాస్తును సంబంధిత వివరాలతో తప్పనిసరిగా సమర్పించాలని ఆయన తెలిపారు. నేటి నుంచి జనవరి 6, 2024 వరకు గడువు ఉంటుందన్నారు. జర్నలిస్టుల గృహ అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం జర్నలిస్ట్ హౌసింగ్ స్కీమ్‌ను ప్రారంభించిందని ఆ మేరకు జీఓ ఎంఎస్ 535 జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం రాష్ట్రవ్యాప్తంగా 60% ప్రభుత్వ సహకారం మరియు 40% జర్నలిస్టు సహకారంతో ఖర్చు-భాగస్వామ్య నిష్పత్తితో రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన ప్రతి గుర్తింపు పొందిన జర్నలిస్టుకు 3 సెంట్ల చొప్పున సరసమైన ఇంటి స్థలాలను అందిస్తుంది. రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత, వారి వివరాలు ప్రాథమికంగా అక్రిడిటేషన్, అనుభవం మొదలైనవాటి కోసం ధృవీకరించబడతాయని మరియు అర్హత ఉన్నట్లయితే, వారి దరఖాస్తులు జిల్లాలకు పంపబడతాయని ఆయన తెలియజేశారు. జిల్లా స్థాయి కమిటీలు జర్నలిస్టుల అర్హతను విధిగా నిర్ధారిస్తాయి మరియు జిల్లాలో ఇంటి స్థలాల కేటాయింపునకు అనువైన భూమిని కూడా గుర్తిస్తాయని ఆయన చెప్పారు. భూముల గుర్తింపు ప్రక్రియను ప్రారంభించేందుకు వారంలోగా జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు లేఖ రాశామని తెలిపారు. గుర్తింపు పొందిన జర్నలిస్టులందరూ ఈ పథకానికి నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని, సమాజానికి జర్నలిస్టులు చేసిన విశేషమైన సేవలను గుర్తించడంలో ప్రభుత్వ చొరవను సద్వినియోగం చేసుకోవాలని విజయ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# గ్రామ, వార్డుల అభివృద్ధికి పెద్దపీట ; జయమనోజ్‌రెడ్డి



**ఆదోనిటౌన్, నవంబర్22, ప్రభాతవార్త;** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో గ్రామ, వార్డుల అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువ నాయకులు జయమనోజ్‌రెడ్డి పేర్కొన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా బుధవారం 27వ వార్డు పరసముల్లా వీధిలో గడప గడపకు జయమనోజ్‌రెడ్డి సందర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, జయమనోజ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, పార్టీ కౌన్సిలర్లు, పార్టీ శ్రేణులు ఇంటింటికి తిరిగారు. ప్రజల సమస్యలను జయమనోజ్‌రెడ్డి అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. సమస్యలను ఎప్పటికప్పుడు నోట్ చేసుకుంటూ వాటి పరిష్కారంకోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని సమాధానం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు పాటు రాష్ట్రాన్ని పాలించిన చంద్రబాబు ఒక్క సంక్షేమ పథకం అయినా ప్రజలకు అందించలేదని ఆరోపించారు. చంద్రబాబునాయుడు అసమర్ధ ముఖ్యమంత్రి అని చెప్పారు. చంద్రబాబు రాష్ట్ర ఖజానాను కొల్లగొట్టి దొంగలకు పంచి పెట్టారని విమర్శలు చేశారు. జన్మభూమికమిటీల ద్వారా ప్రభుత్వ ఫలాలను ఆ పార్టీ అనుచరులకే అందించారే తప్పా ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఏమాత్రం దక్కలేదన్నారు. 14 యేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రగా మార్చిన ఘనత చంద్రబాబుకే దక్కిందని చెప్పారు. నేడు జగనన్న నాలుగున్నరేళ్ల పాలనలో 95 శాతం హామీలను నెరవేర్చి జననేతగా నిలిచారన్నారు. ప్రజాశీస్సులు జగనన్నకే ఉన్నాయన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో జగనన్న మళ్లీ సీఎం కావడం ఖాయమన్నారు. కల్లిబుల్లి మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టేందుకు టీడీపీ నాయకులు వస్తారని, వారి మాటలను నమ్మవద్దని, సంక్షేమ పాలనాదీశుడు జగన్‌నే ఆశీర్వదించి మళ్లీ సీఎంను చేద్దామని, అందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్‌లు నరసింహులు, గౌస్, కౌన్సిలర్ ఫయాజ్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ నియాజ్‌అహ్మద్, నాయకులు, కార్యకర్తలు సింహం నాగేంద్ర, మమ్ముత్తిస్వామి, ఖాదర్, వార్డు ఇన్‌చార్జి హాజీఖాదర్ రహీమ్, వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# పథకాలు కొనసాగాలంటే జగనన్న మళ్లీ సిఎం కావాలి..

**:- సచివాలయ కన్వీనర్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగభూషణంరెడ్డి**



**తుగ్గలి, నవంబరు 22, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సంక్షేమ పథకాలు మరింతగా అమలు జరగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని రాంపల్లి సచివాలయ కన్వీనర్, మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ నాగభూషణంరెడ్డి, సర్పంచ్ మునీంద్రలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో వై ఏపి నీడ్స్ జగన్ ( ఏపి జగనే ఎందుకు సిఎం కావాలి)అనే కార్యక్రమం సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు ఆద్వర్యంలో నిర్వహించారు. అలాగే రాష్ట్రప్రభుత్వం రాంపల్లి గ్రామ సచివాలయ ప్రజలకు సంక్షేమ పథకాల రూపంలో వెచ్చించిన నిధులతో కూడిన బోర్డును ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం జగన్‌మోమన్‌రెడ్డి అనేక రకాల సంక్షేమ పథకాలతో పేద ప్రజల గుండెచప్పుడుగా మారారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే వైసిపికి అఖండ మెజార్టీని చేకూర్చి తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేస్తాయన్నారు. దీంతో వాలంటీర్లు ఏపికి జగనే సిఎం ఎందుకు కావాలి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి గత టిడిపి ప్రభుత్వంలో ప్రజలకు చేసిన మోసాన్ని వివరించి, మన ప్రభుత్వంలో ప్రజలు పొందిన లబ్ధిని వివరించి, జగనన్న ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సిఎంగా జగనన్నే కావాలని వివరించాలన్నారు. అనంతరం వైసిపి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ వక్ఫ్‌బోర్డు చైర్మన్ టిఎండి హుస్సేన్, రాతన మోహన్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకుడు రామచంద్రారెడ్డి, తుగ్గలి శేఖర్‌రెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి, అట్లా బసిరెడ్డి, రాంపల్లి ప్రతాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ లాలెన్న, మద్దిలేటి, ఈశ్వర్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ మానస, గిరిగెట్ల విష్ణువర్ధన్‌రెడ్డి, లంకాయిపల్లి హనుమంతరెడ్డి, శభాష్‌పురం రాఘవరెడ్డి, రాళ్ల సుంకన్నతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు గూళ్యం బాలిక ఎంపిక



**ఆలూరు, నవంబరు 22, ప్రభాతవార్త :** జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు హాలహర్వి మండలం గూళ్యం గ్రామానికి చెందిన గాదిలింగ, సునీత దంపతుల కుమార్తె, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని డి హారిక ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు కె గోపి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 19 నుండి 21వ తేదీ వరకు నంద్యాల జిల్లా మిడుతూరులో నిర్వహించిన 67వ రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీల్లో కర్నూలు జిల్లా మొదటి స్థానం సాధించిందని ఈ పోటీల్లో హారిక మంచి ప్రతిభ కనబరచడంతో జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైందన్నారు. అలాగే బాలుర బేస్‌బాల్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థి జె శశిధర్, మరియు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలలో 9వ తరగతి విద్యార్థి టి శంకర్, గుంటూరులో జరిగిన హ్యాండ్‌బాల్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని కె భారతమ్మలు మంచి ప్రతిభ కనబరిచారన్నారు. పై విద్యార్థిల ఎంపిక పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వీరిని స్పూర్తిగా తీసుకుని విద్యార్థులు మరిన్ని పోటీల్లో రాణించి పాఠశాలు, గ్రామానికి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. అలాగే తక్కువ సమయంలో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి జాతీయ స్థాయికి ఎంపిక చేసిన ఆ పాఠశల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతాప్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు.

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం



**బనగానపల్లె రూరల్, నవంబర్22, ప్రభాత వార్త:** బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ఆదేశాల మేరకు టీడీపీ నాయకుడు బొబ్బల రామమద్దిలేటిరెడ్డి అధ్యక్షతన పట్టణంలోని 1వ వార్డులోని 85వ బూత్ పరిధిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఇందులో భాగంగానే తేదేపా జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మిని మేనిఫెస్టోలోని భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు వివరించారు. అలాగే టీడీపీ అధికారం చేపట్టిన తరువాత ప్రతి కుటుంబానికి రూ. 1.22లక్షల ఆర్థిక లబ్ది చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ వర్కర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సహకరించండి



**బేతంచెర్ల, నవంబర్22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అంగన్ వర్కర్స్ అండ్ వెల్ఫేర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం డిసెంబర్ 8వ తేది నుండి చేపట్టే నిరవధిక సమ్మెకు సహకరిస్తూ సమస్యల పరిష్కారం కూడా చూడాలని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డిలకు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షురాలు షేబారాణి, మండల నాయకురాళ్లు రాజేశ్వరి, అనుషలు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం పెరిగిన విద్య, వైద్యంతోపాటు నిత్యవసర ధరలను దృష్టిలో పెట్టుకుని కనీస వేతనం పెంచాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినా కేవలం రూ. 1000లు మాత్రమే వేతనం పెంచి చేతులు దులుపుకోవడం దారుణమన్నారు. వెంటనే న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల సమ్మెలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వారితోపాటు మల్లేశ్వరి, రాధమ్మ, గుల్జార్‌బీ, పలువురు అంగన్‌వాడీ వర్కర్స్ వెల్ఫేర్స్ పాల్గొన్నారు.

# మాలాధారణ భక్తులకు అన్నదానం ఏర్పాటు



**వెల్దుర్తి, నవంబర్22, ప్రభాతవార్త :** స్థానిక శివాలయంలో బుధవారం జగదుర్తి చక్రపాణిరెడ్డి తన మిత్రులతో కలిసి మాలాధారణ భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. ముందుగా ఆయన శివున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. నియమ నిష్ఠలతో మాలాధారణ వేసిన శివ, ఆంజనేయ, వెంకటేశ్వరస్వామి భక్తులకు అన్నదానం ఏర్పాటుచేసి తన మిత్రులతో కలిసి ఆయన వడ్డించారు. ఈ సందర్భంగా చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా సంతృప్తిగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చక్రపాణిరెడ్డి, మిత్రబృందం పేరేముల సూర్యప్రకాష్‌రెడ్డి, బింగిదొడ్డి విక్రమ్‌సింహారెడ్డి, హరిక్రిష్ణ, కమల్, యానాంహరి, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయికి ఎంపిక



**చాగలమర్రి, నవంబర్22, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న నవ్యశ్రీ అనే విద్యార్థిని జాతీస్థాయి సాఫ్ట్‌పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎం. కోటయ్య తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ఈనెల 4, 5, 6తేదిల్లో ఒంగోలులో జరిగినటువంటి రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ అండర్-17 బాలికల విభాగంలో జిల్లా జట్టు తరుపున పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎంపికైందన్నారు. జనవరి నెలలో రాజస్థాన్‌లో జరగబోయే జాతీయస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 బాలికల సాఫ్ట్‌బాల్ పోటీల్లో మన రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఎంపికైన విద్యార్థినిని పీడీ దాదాపీర్, పీఈటీ భారతి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు మహబూబ్‌బాషా, ఉపాధ్యాయులు రవీంద్రారెడ్డి, శివశంకర్, అంబటి రాజశేఖర్‌రెడ్డి, నారాయణమూర్తి, మహబూబ్ బాషా, సుబ్రహ్మణ్యం, సురేశప్ప, సహదేవరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సూర్యబాబు, భవాని, ఉపాధ్యాయేతర సిబ్బంది బసవరాజు, శైలజ, మధురిమలు అభినందనలు తెలిపారు.

# పాతపాడు మీరాపురం సచివాలయాల పరిధిలో వీక్షిత్ భారత సంకల్పయాత్ర సమావేశం



**బనగానపల్లె రూరల్, నవంబర్22, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా వైద్యాఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పాతపాడు, మీరాపురం సచివాలయాల్లో వీక్షిత్ భారత సంకల్పయాత్ర సమావేశాన్ని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివశంకరుడు, ఎంపీహెచ్‌ఈవో నల్లగట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు మరియు వలంటీర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదిన బనగానపల్లె మండలంలోని టంగుటూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల పాతపాడు, మీరాపురం సచివాలయాల నందు మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు, పెద్దలకు బీపీ, షుగర్ మరియు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ప్రధాన మంత్రి జన్ ఆరోగ్యయోజన, ప్రధాన మంత్రి మాతృవందన యోజన పథకాల వంటి పథకాలను గురించి గర్భిణీ స్త్రీలకు, పెద్దలకు వివరించి ఆ పథకాల ద్వారా ఎలాంటి లబ్ది చేకూరుతుందో తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు, ఆరోగ్య కార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్లు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ పంపిణి వాహనాలపై ప్రదాని ఫోటో పెట్టాలి



**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో రేషన్ పంపిణి చేసే వాహనాలపై దేశ ప్రధాని నరేంద్రమోడీ పోటో తప్పని సరిగా ఉండాలని బిజెపైయం జిల్లా అధ్యక్షులు సిలివేరి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఏపి బిజెపైయం రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ అదేశాల మేరకు నంద్యాల జిల్లా డి.ఆర్.ఓ.కు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు ఆంధ్రప్రదేశ్‌లో పేద ప్రజలకు ఉచితంగా ఇస్తున్న రేషన్ కేంద్రం నిధులతో ఇవ్వడం జరుగుతున్నదని, అయితే రేషన్ పంపిణి వాహనాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్‌మోహాన్‌రెడ్డి పోటో మాత్రమే ఉంటున్నదని, ప్రధాని పోటో లేక పోవడం చాలా భాధాకరమన్నారు. సొమ్ము ఒకరిది సోకు మరోకరిది అన్న రీతిలో వైకాపా ప్రభుత్వం చేస్తున్నదని, వచ్చే నెల రెండవ తేదీలోగా వాహానాలపై ప్రధాని పోటో పెట్టక పోతే బిజెపైయం ఆధ్వర్యంలో వాహానాలపై ప్రధాని పోటో పెడుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపైయం జిల్లా ప్రధాన కార్యదర్శి మనోజ్, జిల్లా ట్రెజరర్ సురేష్, అంజి, వంశీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# "150వాహనాల్లో బస్సు యాత్రకు తరలిన కార్యకర్తలు ..'



**కొలిమిగుండ్ల, నవంబరు 22, ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల నుండి 150ప్రత్యేక వాహానాల్లో బనగానపల్లెలో జరిగిన వైసీపీ సామాజిక సాధికారత బస్సుయాత్రకు తరలి వెళ్లినట్లు వైసీపీ కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపుమేరకు అయా గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు సుమారు 1000మంది కార్యకర్తలను బనగానపల్లెకు తరలించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అదికారంలోకి వచ్చిన తరువాత, ముఖ్యమంత్రి జగనన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారటీ, బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని పెర్కొన్నారు. రాజ్యసభ, శాసన మండలి లాంటి చట్ట సభలు మొదలుకొని స్థానిక సంస్థలు, పార్టీ పదవుల్లో సైతం వారికే అత్యంత ప్రాధాన్యత కల్పించారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో అయా వర్గాలు జగనన్నకు అండగా నిలవాల్సిన అవసర ం ఎంతైనా వుందని అంబటి గుర్విరెడ్డి పెర్కొన్నారు.

# డీఎంహెచ్‌వో ఆకస్మిక తనిఖీ



**చాగలమర్రి, నవంబర్22, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలను జిల్లా వైద్యాఆరోగ్య శాఖ అధికారి వెంకటరమణ బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అక్కడ వివిధ రికార్డులను పరిశీలించి అనంతరం మండలంలోని గొట్లూరు గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి ఈ కార్యక్రమం నిర్వహణ పై ప్రజలను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వివిధ రకాల వైద్యపరీక్షలు, చికిత్సలు అందుబాటులో ఉంటాయని ప్రజలందరు తప్పకుండా సద్వినియోగం చేసకోవాలని కోరారు. వైద్య సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అంజలి, సూపర్‌వైజర్లు రామలింగారెడ్డి, సీతారాములు, ఎంఎల్‌హెచ్‌పీ భాగ్యనాయక్, వైద్యాఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంతర్‌జిల్లా క్రీడా పోటీల్లో రాణించిన విద్యార్థినికి అభినందన



**ఆదోనిలీగల్, నవంబర్22, ప్రభాతవార్త;** ఎస్‌జీఎఫ్ అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో పాల్గొన్న సి. మల్లికార్జున విద్యాలయం విద్యార్థినికి స్కూల్ యాజమాన్యం బుధవారం అభినందించారు. సి. మల్లికార్జున విద్యాలయ హైస్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న బి. శ్రీకాంత్, ఈరమ్మ దంపతుల కుమార్తె బి. సాహిత్య అన్నమయ్య జిల్లాలో జరిగిన అంతర్ జిల్లా కబడ్డీ పోటీల్లో అండర్-14 బాలికల విభాగంలో పాల్గొని మంచి నైపుణ్యం ప్రదర్శించారు. ఈ మేరకు ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ చైర్మన్ విట్టా సతీష్, కళాశాల కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, కరస్పాండెంట్ సూగూరప్ప, జాయింట్ కరస్పాండెంట్ భరత్‌కుమార్, కమిటీ సభ్యులు రవిరెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, హెచ్ఎం నరసింహరాజు, పీఈటీ హరిబాబు, రామన్న తదితరులు విద్యార్థిని అభినందించారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు.

# తప్పులు లేకుండా కులగణన జరగాలి



**జూపాడుబంగ్లా, నవంబర్ 22, ప్రభాతవార్త:** ఈ నెల 27వ తేదీ నుండి డిషెంబర్ 4వ తేదీ వరకు జరిగే కులగణనలో ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బంధిగా నిర్వహించాలని మండలంలో నియమించబడ్డ గణకులను మరియు పర్యవేక్షకులను తహాసిల్దార్ పుల్లయ్యయాదవ్ ఆదేశించారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కులగణన-23 శిక్షణా తరగతుల మాస్టర్ ట్రైనర్లు బి. విజయ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి ఖాజాలకు గణనులకు రెండో రోజు శిక్షణలో సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డీ మదన్‌మోహాన్, డిప్యూటి తహాసిల్దార్ వి. చంద్రశేఖర్, ఎ. పి. యం. అంబమ్మ, మండలంలోని అన్ని సచివాలయాలకు సంభంధించిన కార్యదర్శిలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్22, ప్రభాతవార్త :** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహారతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానంసేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడుతున్నాయి. కాగా సాక్షిగణపతిస్వామివారికి పంచామృతాలతోనూ, ఫలుఫలోదాకాలతోనూ, హరిద్రోదకం, శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది. తరువాత స్వామివారికి విశేషపుష్పర్చన, నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి. కాగా వైదిక సంప్రదాయాలలో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది. కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం, మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి స్కాలర్‌షిప్ ఇవ్వాలి

**ఆదోని రూరల్, నవంబరు 22, ప్రభాతవార్త :** కరువు ప్రాంత విద్యార్థులకు అన్ని రకాల ఫీజులు రద్దు చేసి కరువు స్కాలర్‌షిప్ ప్రతి విద్యార్థికి రూ. 10వేలు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్లా డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఫ్ఐ 6వ పట్టణ మహాసభ పట్టణంలోని ఎస్‌సి బాయ్స్ హాస్టల్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్లా మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కరువు కాటకాలతో అల్లాడుతుంటే ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యం మాత్రం విద్యార్థులను ఫీజులు చెల్లిస్తేనే పరీక్ష ఫీజు తీసుకుంటామని హుకుం జారీ చేస్తున్నారని ఇది సరైంది కాదన్నారు. వర్షాలు లేక పంటలు పండక ఉపాధి లేక వలసలు వెళ్తూ చదువుతున్న విద్యార్థులను వారి వెంట పెట్టుకుని వెళ్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వలసలు నివారించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా వలస భాదిత విద్యార్థులకు అన్నిరకాల ఫీజులు ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తిరుపతి, రవి, మాజీ డివైఎఫ్ఐ నాయకులు లక్ష్మన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీనివాసులు, దినేష్, గౌస్, పవన్, నాగరాజు, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల బెడదను నివారించండి



**హొళగుంద, నవంబరు 22, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో కుక్కల బెడద నివారించాలని గ్రామస్తులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కాలనీల్లో కుక్కలు గుంపుగా ఉండడంతో ప్రజలు, వృద్దులు, చిన్నారులు, మహిళలు రోడ్డుపైకి రావడానికి భయబ్రాంతులకు గురవుతున్నారన్నారు. ఈ మద్యకాలంలో కుక్కలు దాడి చేయడం ఎక్కువైందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దలపై దాడి చేస్తే తప్పించుకోగలరని అదే చిన్నారులపై దాడి చేస్తే ఆ చిన్నారుల పరిస్థితి ఏంటని గ్రామస్తులు సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో స్థానిక బస్టాండ్, వీధుల్లో ఎక్కడ చూసినా కుక్కలు గుంపుగా ఉండడంతో చిన్నారులు, విద్యార్థులు భయాందోళన గురై రోడ్డు మార్చి వెళ్తున్నారన్నారు. దీనిపై వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పవిత్రమైన అక్షితలు అందజేత



**కౌతాళంరూరల్, నవంబర్22, ప్రభాత వార్త:** రామ జన్మభూమి అయోధ్యలో భవ్య రామమందిర నిర్మాణం త్వరలో పూర్తి అయ్యి మహా ప్రాణప్రతిష్ట జరుగుతున్న శుభ సందర్భంలోభగవాన్ రామ్‌లల్లా విరాజ్‌మాన్‌ను పూజించిన పవిత్ర అక్షితలు జిల్లా కేంద్రం నుంచి రెవెన్యూ మండలాలకు, అలాగే కౌతాళం మండలానికి కూడా ఆ పవిత్రమైన అక్షితలను జిల్లా నాయకులు అర్ధగేరిబసవన్నగౌడ్, హనుమంతరెడ్డి, ఇతర జిల్లా నాయకుల చేతులమీదుగా అందజేశారు. కౌతాళం మండల విశ్వహిందూ పరిషత్ నాయకులు చంద్రశేఖర జాగిర్దార్‌కి అందించారు. ఈ పవిత్రమైన అక్షితలను దగ్గరలోని దేవాలయాల్లో ఉంచి పూజా కార్యక్రమాలను నిర్వహించి అయోధ్య రామ మందిర ట్రస్టు వారు నిర్ణయించిన పద్ధతిలో మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని అన్ని గ్రామాలకు అక్షితలతో పాటు అయోధ్య మందిరం యొక్క భవ్యమైన చిత్రపటం సూచన పత్రాన్ని అందజేస్తామని చంద్రశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, హిందూ బంధువులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలు తెలిసిన సి.యం.జగన్‌మోహాన్‌రెడ్డి



**నందికొట్కూరు, నవంబర్ 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదల కష్టాలు తెలిసిన ముఖ్యమంత్రి కావడంతోనే అనేక సంక్షేమ పథకాలు పెట్టి ఆదుకుంటున్నాడని పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం 11వ సచివాలయ పరిధిలోని 6, 9, 11వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతు రాష్ట్రంలో ఏ ఒక్క వర్గానికి అన్యాయం జరగరాదని సచివాలయ వాలెంటరీ వ్యవస్థను తెచ్చి పార్టీలకు, కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత సి. యం. జగన్‌మోహాన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి అండదండలతో కోట్లాది రూపాయలతో పట్టణంలో అభివృద్ది పనులు చేయడం జరిగిందన్నారు. 2024లో ఎన్నికల్లో అందరు కలిసికట్టుగా పని చేసి జగనన్ననే గెలిపించుకుందామని ఆయన తెలిపారు. అనంతరం వైకాపా జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జేసిఎస్ కన్వీనర్ అబుబకర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతికౌన్సిలరు అబ్దుల్ రవూఫ్, చాంద్‌బాషా, లాలుప్రసాద్, హమీద్, వైకాపా నాయకులు రజినీకుమార్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, చింతా సత్యనారాయణ, ఆర్ట్‌శ్రీను, కురువ శ్రీను, శాలిభాషా, బ్రహ్మయ్యచారి, రమణ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందాం..

:- కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కర్నూలు రూరల్,నవంబరు 22,ప్రభాతవార్త :** జగనన్నని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సచివాలయం-1 నందు ఏపికి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సుధాకర్, మండల ఎంపిపి డి వెంకటేశ్వరమ్మ,కర్నూలు మండల వైసిపి కన్వినర్ పసుపుల భాష, వైస్ ఎంపిపి నెహెమ్యా,సర్పంచ్ సోమేశ్వరమ్మ, ఎంపిటిసి జ్యోతిలతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధాకర్ నాయకులతో కలిసి జెండాను ఎగురవేశారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే సుధాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు కేవలం పార్టీలో తిరిగే కార్యకర్తలు,నాయకుల కుటుంబాలకే అందేవన్నారు. చంద్రబాబు దాదాపు 600అబద్దాలు చెప్పి ముఖ్యమంత్రి అయ్యి నిరుద్యోగులు, యువత,మహిళలు,వృద్దులు,రైతులను మోసం చేశారని అన్నారు. పూర్వం రోజుల్లో మనిషి నోటి మాటకు విలువ ఉండేదని కానీ ఇప్పటి కాలంలో డబ్బుకే విలువ ఉందన్నారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందన్నది ముఖ్య మంత్రి సంకల్పం అన్నారు. ప్రతి కుటుంబానికి వారి పేదరికంని,వారి ఆర్థిక స్థితిని అర్హత ద్వారా చూసి సంక్షేమ పథకాలు అందచేసి ప్రతి కుటుంబాన్ని ఆర్థికంగా బలపరుస్తున్నారన్నారు. వైఎస్సార్ పాలన స్వర్ణయుగంలాంటిదని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా నేను చదువుకుని ఒక డాక్టర్‌గా ఎదిగానన్నారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్,108,104, ఫీజురీయింబర్స్‌మెంట్,ఇళ్ల నిర్మాణాలు,పెన్షన్స్,సాగునీటి ప్రాజెక్టులు ఇలా ఎన్నో పథకాలను తీసుకొచ్చి ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేశారన్నారు. తండ్రి అడుగుజాడల్లో తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ అర్హులందరికి పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందచేస్తున్నారన్నారు. సచివాలయాలు, రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అందులో సిబ్బందిని నియమించి ప్రజలు,రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ఈ కార్యక్రమంలో కర్నూలు మండల మాజీ ఉపాధ్యక్షుడు డి వాసు,జడ్పిటిసి ప్రసన్నకుమార్,సచివాలయ కన్వినర్లు ఆర్ ఏసేపు,టి సురేష్,ఉల్చాల గ్రామ సర్పంచ్ విద్యాసాగర్,మద్దిలేటి రెడ్డి,సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి,మాజీ కోఆప్షన్‌మెంబర్ అజీస్,వాల్మీకి సేవా సంఘం నాయకుడు గోవర్థన్,పంచాయతీ సెక్రటరీ పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## పందుల వేట కోసం వేసిన విద్యుత్ తీగలు తగిలి వ్యక్తి మృతి



**బేతంచెర్ల,నవంబర్22,ప్రభాతవార్త:** బేతంచెర్ల నగర పంచాయతీ పరిధిలోని బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన పిల్లి మల్లికార్జున పొలం వద్ద పంది వేట కోసం వేసిన విద్యుత్ తీగలు తగిలి పిట్టల మాదన్న(49)అనే వ్యక్తి మృతి చెందగా ఆనవాళ్లను రూపుమాపేందుకు నిందితులు పూడ్చిపెట్టారని మృతుడి భార్య సరస్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ శివశంకర్ నాయక్ బుధవారం తెలిపారు.వివరాల మేరకు పిట్టల మాదన్న భార్య సరస్వతిలు మేకలు మేపుకునేందుకు పిల్లి మల్లికార్జున పొలం వైపు మంగళవారం వెళ్లారు.అదే గ్రామానికి చెందిన బోయ జయరాముడు,బోయ వెంకటరాముడు,వడ్డె మధు అలియాస్ కప్పిగాడులు పందుల వేట కోసం విద్యుత్ సరఫరాతో ఆ పొలం వద్ద ఎవరికి తెలియకుండానే తీగలను అమర్చారు.ఇది తెలియని మృతుడు జీవాలను తీసుకుని వెళ్లి షాక్‌కు గురై మృతి చెందాడు.భార్య సరస్వతి జీవాలతో ఇంటికి వచ్చి భర్త రాలేదని రాత్రంతా వెతికినా ఆచూకీ దొరకలేదు.పందుల కోసం విద్యుత్ తీగలను అమర్చిన నిందితులు మాదన్న మృతదేహాన్ని చూసి ఆనవాళ్లను రూపుమాపేందుకు సంఘటన స్థలం నుండి ముదిగేటమ్మ పొలం వద్ద రైల్వే నూతన ట్రాక్ కోసం తవ్విన గుంతలో పూడ్చిపెట్టారు.మరోమారు ఆచూకీ కోసం వెతికిన బంధువులకు మృతదేహం కనిపించడంతో సమాచారం అందుకుని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం బనగానపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

## సంక్షేమ ఫలాలే...ఏపీకి జగనే ఎందుకు కావాలంటే నిదర్శనం

- సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి




**వెలుగోడు,నవంబర్22,ప్రభాతవార్త :** దేశంలో ఏ రాష్ట్రం అందించని సంక్షేమ ఫలాలను పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అర్హులైన ప్రతి లబ్దిదారుని గడపకు అందిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం నిత్యం కృషి చేస్తున్న రాష్ట్రం ముఖ్యమంత్రి జగనే ఎందుకు కావాలంటే ఇవే నిదర్శనమని శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి అన్నారు. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి ఆదేశాలమేరకు బుధవారం వెలుగోడు పట్టణంలోని సచివాలయం 3 యందు ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమానికి అయన హాజరై వైకాపా జెండాను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సచివాలయం3 అవరణయందు నిర్వహించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ దేశంలో ఏరాష్ట్రంలో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వమే గుర్తించి మీకు ఈ సంక్షేమ పథకానికి అర్హులను తెలిపి వారి ఖాతాలో నేరుగా డబ్బు జమా చేస్తున్న ప్రభుత్వం వైకాపా ప్రభుత్వం అన్నారు. నిరుపేదల ప్రజలకు అర్థికంగా అభివృద్ధి అందిస్తున్నామన్నారు. జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన,జగనన్న విదేశీ విద్యాదీవెన, వైఎస్సార్ రైతు భరోసా, డా.వైఎస్సార్ ఉచిత పంటలబీమా, వైఎస్సార్‌సున్నావడీ పంటరుణాలు, రైతులకు ఇన్‌పూట్ సబ్సిడీ, మత్స్యకార భరోసా,వైఎస్సా పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ అసరా ఇలా ప్రతి విభాగానికి సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపకల్పన చేసి అచరణలో పెట్టి దేశంలోనే సంక్షేమ పథకాల అమలులో రాష్ట్రాన్ని మొదటి స్థానంలో ఉంచారన్నారు. అలాగే 24వతేది అత్మకూరులో జరగపోయే సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, ఎంపీపీ లాలం రమేష్, జిల్లా కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సులేమాన్, వైకాపా నాయకులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి,రామోహన్‌రెడ్డి, సచివాలయ 3 కన్వీనర్ ఖాదర్ వలి, నజీర్ అహమ్మద్, రైతు సంఘం అధ్యక్షులు తెలుగు వెంకటరమణ, గోవిందు, సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులు, వార్డు ఇన్‌చార్జులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గడప గడపకు..!

## - ఎమ్మెల్యే సుధాకర్



**కర్నూలు రూరల్,నవంబరు 22,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కొరకే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోడుమూరు ఎమ్మెల్యే సుధాకర్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 7వ రోజు బుధవారం మండల పరిధిలోని గార్గేయపురం గ్రామంలో సచివాలయం-1 పరిధిలో బోయపేట, గొల్లపేట,మాలగేరి ఏరియాల్లో జరిగింది. ఎమ్మెల్యే సుధాకర్ అక్కచెల్లెమ్మలు,అన్నదమ్ములు, వృద్దులు, వికలాంగులను జగనన్న ముఖ్యమంత్రి అయినప్పటి నుండి సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబానికి ఎంతమేర సంక్షేమ పథకాల ద్వారా వారి ఖాతాల్లో నగదు జమ అయిందో వివరించారు. అలాగే ప్రతి ఇంటికి తిరుగుతూ గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలు డ్రైనేజీ కాలువలు,ఇంటి స్థలాలు,రెవెన్యూ సమస్యలు మొదలగు వాటిని సాధరంగా విని సమస్యల పరిష్కారానికి ఆయా సంబంధిత అధికారులు వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం 250వ రోజు పూర్తి చేసుకున్న సందర్బంగా గ్రామ వైసిపి నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్‌కటింగ్ చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోడుమూరు నియోజకవర్గంలో దాదాపు 82వేల ఇళ్లు ఉన్నాయని సిఎం జగన్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టడంతో దాదాపు 70వేల పైచిలుకు ఇళ్లను నేను స్వయంగా తిరిగి ఆ ఇంటి యజమానులతో కలిసి ఫోటో దిగడం నా అదృష్టంగా భావిస్తానన్నారు. నియోజకవర్గంలో అక్కడక్కడ సమస్యలు ఉన్నాయని ఆ సమస్యలు ప్రజలు నాకు చెప్పేటప్పుడు ఒక్కొక్కరు ఒక విధంగా చెబుతారని ఒకరు విమర్శాత్మకంగా, మరొకరు కాళ్ల,వేళ్ల పడుతూ,మరొకరు వినయంగా చెబుతారని వీటిలో ప్రధాన అంశం ఏమిటి ఆ సమస్యలు మనం తెలుసుకోవడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కావున ఎమ్మెల్యే,ఎంపి, మంత్రి అయినా సంక్షేమ పథకాల ద్వారా ఎటువంటి అవినీతి లేకుండ వారి అకౌంట్‌లో నగదును లేదా నగదును ముఖ్యమంత్రి డైరెక్టుగా బటన్ నొక్కి నగదు జమ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి అబిమానులు,కార్యకర్తలు,నాయకులు,సచివాలయ సిబ్బంది,అంగన్‌వాడి సిబ్బంది,ఆశా,వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాబు రాక పోతే మన భవిషత్తు అందకారమే : బిసి



**కోవెలకుంట్ల,నవంబరు 22,ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో మనందరము బాబును సియం చేయక పోతే మనందరీ భవిషత్తు అందకారము అవుతుందని మాజీ యంయల్ఎ బిసి జనార్దనరెడ్డి అన్నారు. బాబు షూర్టి భవిషత్తు గ్యారెంటీ అనే కార్యక్రమములో బాగంగా బుదవారము రాత్రి అయన సంజామల మండలంలోని రెడ్డిపల్లె గ్రామంలో ప్రజలతో మమేకము అయ్యారు. ఈ సందర్బముగా అయన మాట్లాడుతూ ఒక సారి పేరుతో ఇప్పుడున్న ముఖ్యమంత్రి సర్వనాశము చేశాడని చెప్పారు. ఏదీ చూసి మందుతున్నాయని చెప్పారు. రైతులకు గిట్టు బాటు దరలేదు. వంట చేసుకోవడానికి గ్యాస్ దర పెరిగింది. అలాగే రైతులు పంటలు సాగు చేసుకోవడానికి రసాయన ఎరువులు మండాయి. చివరకు వాటిని కొనుగోలు చేసి భూమిలో పోస్తే వర్షాలు కూడ కురవక పోవడము పంటలు ఎండుతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో కరువుతో 400మండలాలు అల్లాడుతుంటే ఈయన కేవలము 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించారని చెప్పారు. రాష్ట్రంలోకి ఎవరు పెట్టుబడులు పెట్టడానికి ముందుకు రాక పోవడము చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రాక ఇతర రాష్ట్రాలకు వలస పోవాల్సిన దుస్థితి దాపురించిందని చెప్పారు.అలాగే రాష్ట్రంలో అరాచకాలు అదికమైనాయని చెప్పారు.ఎవరు ప్రశ్నించిన వారిని జైలుకు పంపుతున్నారని చెప్పారు.ఈ ముఖ్యమంత్రి మరో మారు వస్తే ఇక రాష్ట్రంలో మనుషులకు స్వేచ్చా పవనాలు ఉండవని చెప్పారు.రౌడీలదే రాజ్యము అవుతుందని చెప్పారు. మన అందరము మేలుకుని బాబును ముఖ్యమంత్రిని చేసుకుంటే మన పిల్లల భవిషత్తు బాగుటుందని చెప్పారు. అలాగే ఉదోగాలు పొందడానికి ఫ్యాక్టరీలు వస్తాయని



అలాగే మహిళలకు బస్సుల్లో ఉచితంగా ప్రయాణము ఉంటుందని చెప్పారు.,ఇంట్లో ఎంత మంది ఉంటే అ ందరికి తల్లికి వందనము పేరుతో బ్యాంకులో నగదు జమ అవుతుందని చెప్పారు.నిరుద్యోగ భృతి కింద రూ 3000అందిస్తారని చెప్పారు. రైతులకు ఏటా రూ 20000అందించడము జరుగు తుందని చెప్పారు.అలాగే ప్రతిమహిళకు నెలకు రూ 1500అందించడము జరుగు తుందని చెప్పారు.ఇలా బాబు వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని అందువల్ల బాబును ముఖ్యమంత్రిని చేసుకుందామని బిసి పిలుపు నిచ్చారు.

## రూ 9.60కోట్లతో టిటిడి కళ్యాణ మండప నిర్మాణం



**నంద్యాల, నవంబరు 22,ప్రభాత వార్తప్రతినిధి :** నంద్యాల పట్టణం లోని రూ 9.60 కోట్లతో నిర్మాణం చేస్తున్న టిటిడి కళ్యాణ మండము నకు యంపి పోచాబ్రహ్మానందరెడ్డి, యంయల్ఎ శిల్పారవిచంద్రకిశో రురెడ్డి ఎమ్మెల్సీ ఇస్సాకు బాషలు భూమి పూజ చేశారు.తిరుమల తిరుపతి దేవస్థాన అద్వర్యంలో రూ 9.60కోట్ల నూతన టిటిడి కళ్యాణ మండపమునకు బుదవారము యంయల్ఎ ఎమ్మెల్సీ యంపి కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్బముగా ఎంఎల్ఎ మాటాతూ నంద్యాల పట్టణంలో గత 40 సంవత్సరాలు క్రితము టిటిడి కళ్యాణ మండపములో అనేక శుభకార్యలకు వివాహాలకు వేదికగా ఉండేదన్నారు. అయితే కాలక్రమేన కళ్యాణ మండపము శిథిలావస్థకు చేరుకుందని చెప్పారు. ఈ కళ్యాణ మండపానికి పూర్వ వైభవము తీసుకురాలవన్నా సంకల్పముతలో నపాటి టిటిడి చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి ఈఓలు సహకారముతో 2022 నవంబరు 30వ తేదిన టిటిడి కళ్యాణ మండపమునకు నిదులు విడుదల చేశారన్నారు. ఈ సందర్బముగా భూముల కరుణాకరరెడ్డి ,ఈఓ దర్మారెడ్డిలకు దన్యవాదాలు చెప్పారు. అలాగే నంద్యాల కళ్యాణ మండప నిర్మాణానానికి అత్యంత విలువైన స్థలాన్ని దానము చేసిన ఎలుకూరి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అబినందనులు చెప్పారు. కళ్యాణ మండము 18 నెలల్లో పూర్తి చేయాలిని కాంట్రాక్టరుకు సూచించారు. ఈకళ్యాణ మండపము అందరికి అందుబాటులో అన్ని హంగులతో అదునాతనసౌకర్యాలతో సువిశాల ప్రాంగణములో రూపుదిద్దుకుంటుందన్నారు. త్వరలో నంద్యాల పట్టణంలో దిబెస్టు కళ్యాణ మండపముగా నిర్మాణం చేపట్టడము జరుతుందని చెప్పారు. టిటిడి వారి అద్వర్యంలోనిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్టు నిదుల వినియోగిన్న రాజకీయం చేయడము సరికాదన్నారు. టిటిడి ద్వారా రాష్ట్రంలో శిథిలావస్థలో ఉన్న అనేక దేవాలయాలు కళ్యాణ మండపాలు పుర్వవైభము సంతరించుకుంటున్నాయనా న్నరు. టిటిడి చైర్మన్ కరుణాకరరెడ్డి మాజీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి లపై రాజకీయాలు చేయడము సరికాదన్నారు. ఎమ్మెల్సీ ఇస్సాకు బాష మాట్లాడుఏతూ నంద్యాల్లో టిటిడి అద్వర్యంలో దైవకార్యం నిర్వహించడము సంతోషమన్నారు.

## ఆర్టీసి అధికారులపై మండల సభ్యులు ఆగ్రహం..



**కోసిగి, నవంబరు 22, ప్రభాతవార్త :** ఆర్టీసి అధికారుల పనితీరు సరిగా ఉండడం లేదని, కోసిగిలో ఉన్న ఆర్టీసి బస్టాండ్‌లో మట్కాకు నిలయంగా మారిందని కోసిగి మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు..బుధవారం కోసిగి సర్వసభ్య సమావేశం మండల అధ్యక్షులు లవకుశ ఈరన్న అధ్యక్షతన, ఎంపీడివో రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశ భవనంలో నిర్వహించారు.. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిధిగా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్‌రెడ్డి హాజరయ్యారు.. అనంతరం జరిగిన సర్వసభ్య సమావేశంలో కోసిగి మండలంలోని అధికారుల పనితీరుపై అసహనం వ్యక్తం చేసారు.. ముందుగా కోసిగిలో ఉంటున్న ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికుల కంటే మట్కా రాయుళ్లే అధికంగా ఉంటున్నారని, దీంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.. అంతేకాక ఈ బస్టాండ్‌లో కంట్రోలర్‌ను ఏర్పాటు చేయకపోవడంతో బస్టాండ్‌లో అసాంఘిక కలాపాలు జరుతున్నాయని, ముఖ్యంగా వివిధ రకాల వ్యాపారాలు చేసుకునే వారు ఇక్కడే వ్యాపారాలు కొనసాగిస్తుండడం జరుగుతోందని, ఈ బస్టాండ్ పట్ల ఆర్టీసి అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడం మంచిది కాదన్నారు.. అంతేకాక కోసిగి నుండి బెంగుళూరుకు బస్సు సౌకర్యం కల్పించాలని, గతంలో ఉన్న ఈ సర్వీసును తొలగించడం మంచి పద్దతి కాదన్నారు.. అనంతరం హౌసింగ్ బిల్లుల కోసం లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే మంజూరు అయ్యేలా చూడాలని హౌసింగ్ అధికారిని కోరారు.. కోసిగి కొండల్లో చిరుతపులుల సంచారం కొనసాగుతుడడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నప్పటికి అటవీశాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారిపై కూడా మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు.. వెంటనే చిరుతపులులను బందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. ఇక పాఠశాలల పరిస్థితి అధోగతిగా మారాయని, ఉపాధ్యాయుల కొరత ఎక్కువగా ఉందని అక్షరాస్యతలో వెనుకబడిన కోసిగి మండలంలో ఉపాధ్యాయులు లేకపోవడం విచారకరమని, సంబందింత విద్యాధికారులు ఏమాత్రం స్పందించడం లేదని, వారిపై కూడా మండిపడ్డారు.. ఇక మండలంలో పలు రోడ్ల దుస్థితి అధ్వాన్నంగా ఉండడంతో ఆర్‌అండ్ బి శాఖ అధికారులపై కూడా మండల సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేసారు.. వెంటనే రోడ్లను పునర్మించాలని కోరారు. సింగల్‌విండో అధ్యక్షులు నాడిగేని నరసింహులు, అధికారులు, ఇంజనీర్లు, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు, పాల్గొన్నారు..

## కొత్త ఓటర్ల నమోదు చేపట్టండి - జేసీ మౌర్య



**కర్నూలు, నవంబర్ 22, ప్రభాతవార్త :** పాణ్యం అసెంబ్లీ నియోజక వర్గంలో మిగిలి పోయిన కొత్త ఓటర్లను నమోదు చేయించవలసిందిగా రాజకీయ పార్టీ ప్రతినిధులను జిల్లా జాయింట్ కలెక్టర్ నారపు రెడ్డి మౌర్య కోరారు. బుధవారం సాయంకాలం జాయింట్ కలెక్టర్ తన ఛాంబర్ లో పాణ్యం నియోజకవర్గ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులను పోలింగ్ స్టేషన్ల ను పరిశీలించి , పోలింగ్ స్టేషన్ కు సంబంధించిన మరియు ఓటరు ముసాయిదా జాబితా లో ఉన్న తప్పులు , సమస్యల గురించి తెలుప వలసిందిగా కోరారు. ఈ సందర్భంగా కరిమద్దల గ్రామంలో (గడివేముల మండలం ) పోలింగ్ స్టేషన్ కు వెళ్లుదారి చాలా ఇరుకుగా ఉందని దాన్ని మార్చాలని మరియు కల్లూరు మండలం చెన్నమ్మ సర్కిల్లో ఒక వార్డు ఓటర్లు వేరొక వార్డులో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ కు హైవే 44 దాటుకుని వెళ్ళవలసి ఉన్నదని దాన్ని కూడా మార్చాలని కోరారు. పై రెండు విషయాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.పాణ్యం నియోజకవర్గంలో క్రొత్త ఓటర్లను నమోదు చేయు కార్యక్రమము ప్రభుత్వం చేస్తుంది , అలాగే రాజకీయ పార్టీలు కూడా క్రొత్త ఓటర్ల నమోదు కార్యక్రమం చేయాలని డిసెంబర్ 2 మరియు 3 వ తారీకు ల లో జరిగే కార్యక్రమం కు ఎక్కువ సంఖ్యలో క్రొత్త ఓటర్లు వచ్చేలాగా కృషి చేయాలని కోరారు.ఒకే ఫోటోతో నమోదు అయి ఉన్న ఎక్కువ ఓటర్ ల ను , ఒకే పేరుతో ఎక్కువగా ఉన్న ఎక్కువ ఓటరులు, జనాభా ప్రాతిపదికన ఉండవలసిన ఓటర్ల సంఖ్య వాటిని క్షుణ్ణంగా పరిశీలిస్తామని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో రాజకీయ పార్టీ ప్రతినిధులు సుధాకర్ , హనుమంత్ రెడ్డి ,రామ్మోహన్ రెడ్డి సురేష్ , యశ్వంత్ రెడ్డి , పాణ్యం నియోజకవర్గ సూపర్‌ఇండెంట్ పాల్గొన్నారు.

## మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన

- నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలి ; సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్



**ఆదోనిలీగల్, నవంబర్22, ప్రభాతవార్త;** నైపుణ్యాభివృద్ధి మరియు శిక్షణశాఖ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బుధవారం నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు విశేష స్పందన లభించింది. ఈ జాబ్‌మేళాకు ముఖ్య అతిథిగా ఆదోని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గ నిరుద్యోగ యువతీ యువకులు అందరూ ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్‌మేళాలో సీటెక్, రేడియంట్ సెల్కాన్ ఎలక్ట్రికల్ ప్రయివేట్ లిమిటెడ్, శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎస్కే బయో ఎంటర్‌ప్రైజెస్, ఫ్యూజన్ మైక్రో ఫైనాన్స్, నవభారత్ ఫర్టిలైజర్స్,ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్, అమర్‌రాజా గ్రూప్, ఫ్లిప్‌కార్ట్, సీఎంఆర్ ఈఓ అల్యూమినియం ప్రయివేట్ లిమిటెడ్, ఆటో సెన్స్, మితుభాష, ఆస్ట్రోస్టిల్స్, వివిధ కంపెనీల ప్రతినిధులు ఉద్యోఅల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపుగా వందల సంఖ్యలో నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు. వీరిలో చాలామంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ మెగా జాబ్ మేళాలలో హాజరైన అభ్యర్థులకు ఎమ్మెల్యే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయించారు. నైపుణ్యాలను పెంపొందించుకుని ఉపాధి అవకాశాలను పొందాలని సబ్‌కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఆదోని మున్సిపల్ చైర్‌పర్సన్ బి.శాంత, ఆదోని మార్కెట్‌యార్డు చైర్మన్ మజర్‌అహ్మద్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరస్పాండెంట్ శ్రీ సీఏబీ దైవాధీనంరెడ్డి, ఆదోని ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీమోహన్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వి.శ్రీకాంతరెడ్డి, నరసింహామూర్తి, కళాశాల సిబ్బంది, నైపుణ్యాభివృద్ధి, శిక్షణశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీగిరి క్షేత్రం నుండి శ్రీశైలంకి భక్తులు పాదయాత్ర



**ఆస్పరి,నవంబరు 22,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ కొండల్లో శ్రీగిరి క్షేత్రంలో వెలసిన శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయం నుండి ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో 600మంది భక్తులు శ్రీశైలంకు బుధవారం పాదయాత్ర ప్రారంభించారు. కార్తీక మాసంను పురస్కరించుకుని ఆస్పరి మండలంలోని వివిధ గ్రామాల నుంచి భక్తులు శ్రీశైలంకి వెళతారు. ముందుగా శ్రీ పంచలింగేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆలయ నిర్వాహకులు శ్రీనివాసనాయన మాట్లాడుతూ శ్రీశైలంకు వెళ్లే భక్తులు ఫారెస్టు అడవులలోనే రెండ్రోజుల పాటు భజనలు చేస్తూ డప్పులతో మారుమోగుతుందన్నారు. ఈ రెండు శ్రీశైలంకు వెళ్లే మార్గ మద్యలో పెద్ద చెరువు,భీముని కొల్లు ప్రాంతాలలో నిద్రించి చిన్నలు,పెద్దలు ఓంనమ:శివాయ అనుకుంటూ వెళ్లి అక్కడికి చేరుకుంటారు. 22న పాదయాత్ర బయలుదేరి 24న శుక్రవారం ఉదయం శ్రీ మల్లికార్జున స్వామి,భ్రమరాంబిక అమ్మవార్లను దర్శించుకుంటున్నట్లు ఆయన తెలిపారు. పాదయాత్రకు వెళ్లిన భక్తులకు శ్రీనివాసనాయన ఆధ్వర్యంలో దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో వీరేష్,సుధా,రవి,నీలకంఠ,రవిచంద్ర, రవీంద్ర బాబు, నాగరాజు,ముక్కన్న,రంగన్న,తిక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల నుండి తప్పిపోయిన బాలిక



**మంత్రాలయం,నవంబర్ 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని మంత్రాలయం రైల్వే స్టేషన్(తుంగభద్ర)లో రైల్వే అధికారులు మంగళవారం రాత్రి ప్లాట్‌ఫాంపై ఒంటరిగా ఉన్న బాలికను గుర్తించారు.ఆ బాలిక వివరాలు సేకరించి క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు ప్పగించారు.అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ సిద్దారెడ్డి తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం,బళ్ళారి పట్టణానికి చెందిన మనోహర్ కుమార్తె జయప్రియ ఓ పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది.అయితే బాలిక పాఠశాలలో గొడవపడి ఎవరికీ చెప్పకుండా రైలుఎక్కి మంత్రాలయం వచ్చింది.మంత్రాలయంలో ఉన్న రైల్వే స్టేషన్ ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంపై బాలిక ఉన్నట్లు రైల్వే అధికారులు గుర్తించారు.బాలికను అడ్రస్ తెలుసుకొని అధికారులు బాలిక కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.బాలికతండ్రి మనోహర్ మంత్రాలయం చేరుకొని రైల్వే అధికారులను కలిశారు.అధికారులు బాలికను క్షేమంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.తమ కుమార్తెను క్షేమంగా తమకు అప్పగించిన రైల్వే అధికారులకు బాలిక కుటు ంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.వీరివెంట రైల్వే పోలీసులు పరశురాం తదితరులు ఉన్నారు.

## అన్నదాతకు అండగా తెలుగుదేశం పార్టీ..!

:- టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ

**ఆదోని రూరల్,నవంబరు 22,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాతలకు అండగా నిలుస్తుందని టిడిపి మాజీ ఇంచార్జ్ గుడిసె ఆది కృష్ణమ్మ అన్నారు. బుధవారం బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో ఇంటింట సూపర్ సిక్స్ మినీ మేనిఫెస్టో గురించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగన్‌రెడ్డి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను ఆదుకోవడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఈ ఏడాది అతివృష్టి వల్ల రాష్ట్రంలో కరవు వల్ల దాదాపు 400మండలాల్లో కరువు ఉంటే కేవలం 103మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించేసి కేంద్రానికి పంపించడం కంటి తుడుపు చర్య అన్నారు. ఆదోని డివిజన్‌లో కరువు తాండవిస్తుంటే ఇక్కడున్నటువంటి ఎమ్మెల్యేలు ఎవరు కూడా మాట్లాడకపోవడం దారుణమన్నారు. ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించిన ప్రాంతాల్లో తీసుకున్న చర్యలు ఏంటి అని ఆమె ప్రశ్నించారు. చంద్రబాబును తిట్టడానికి తప్ప ఇరిగేషన్ మంత్రి శాఖాపరమైన అంశాలపై మాట్లాడడం లేదన్నారు. తెలివి తక్కువ,చేతకాని,చేయలేని ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు..భవిష్యత్తులో చూడలేమన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలో వచ్చిన వెంటనే అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకు ఏడాదికి రూ.20వేలు ఆర్థిక సహాయం అందచేస్తుందన్నారు. అలాగే తల్లికి వందనం కింద ఇంట్లో చదువుకునే విద్యార్థులందరికి రూ.15వేలు,ఆడబిడ్డ నిధి కింద 18సం॥లు నిండిన ప్రతి మహిళకు రూ.1500లు,మహిళలకు జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు గుడిసె శ్రీరాములు,మాజీ ఎంపిపి మురళీ,రాఘవరెడ్డి,ఇంద్రానగర్ వీరేష్, పెద్దతుంబళం శీను,నరసప్ప,నాగేంద్ర,సురేష్,భరత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులు దేవస్థానంలో వర్తింపచేయాలి

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్22,ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానంలో దుఖాణాల కేటాయింపులు జరపాలంటే పబ్లిక్ వేలంపాటల ద్వారానే నిర్వహించాలని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికి వాటిని పరిగణంలోకి తీసుకోకుండా 24 మందికి కమీషనర్ ఉత్తర్వులు ఇచ్చినారని దుఖాణాలను కేటాయించడం సరికాదని విశ్వహిందూ పరిషత్ సెక్రటరి ఎ.కాశయ్య శుక్రవారంనాడు శ్రీశైలదేవస్థానం ఈఓ పెద్దిరాజును కలిసి వినతిపత్రం అందజేసారు.గతంలో వేలం పాలలు దేవస్థానం నిర్వహిస్తే స్వచ్చందగా పాల్గొని పెద్ద మొత్తంలో దుఖాణాలకు వ్యాపారులు బాడుగలు చెల్లిస్తుంటే ఇప్పుడు తక్కువ మొత్తంకు కొత్తగా దుఖాణాలు కేటాయించడం సరికాదని పేర్కన్నారు.దుఖాణాల నడుమ అతికోద్ది స ్థలం ఉండడంతో ప్రమాదాలు ఏమైన జరిగితే ఇబ్బందులు జరుగుతాయని చెప్పారు.నూతనంగా కేటాయించిన దుఖాణాలను తొలగించే ప్రయత్నం జరగకపోతే న్యాయపరమైన పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు.

## నందికొట్కూరు చేరుకున్న అయోధ్య అక్షింతలు



**నందికొట్కూరు,నవంబర్ 22,ప్రభాతవార్త:** అయోధ్యలో నిర్మితమవుతున్నటువంటి భవ్యమైన రామ మందిరం నుండి శ్రీరాముని ఆశీస్సులతో అనేక వేద పండితులతో ఆశీర్వదించిన రాములవరి అక్షింతలు నేడు నందికొట్కూరుకు చేరుకున్నాయి. బుధవారం శ్రీఅయ్యప్పస్వామి ఆలయం నుండి ఆంజనేయ మాలధారణ స్వాములు అత్యంత భక్తిశ్రద్దలతో ఊరేగింపుగా శ్రీరాముల వారి దేవాలయానికి చేర్చారు. అక్కడ పూజల అనంతరం భక్తులకు ఇవ్వడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల బిజెపి కార్యదర్శి గూడూరు రవికుమార్‌రెడ్డి, రూరల్ అధ్యక్షులు కాకర్ల కిరణ్‌కుమార్, పాణ్యం నరేంద్ర, గూడూరు శివప్రసాద్, మిట్ట రమేష్ తదితరులు పాల్గొన్నారు.